# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 25, డిసెంబర్ 2025 16 పేజీలు







ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ సందడి
విద్యుద్దీపాలలో చర్చీల అలంకరణ

# ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా.. క్రిస్మస్ సందడి

క్రిస్మస్ క్రిందటి రాత్రి శాంతాక్లాజ్ ఆకాశం నుండి ధృవపు జింకలు లాగే తన బండిలో వచ్చి పిల్లలకు బహుమతులు ఇచ్చి వెళ్తాడని నమ్ముతాం . అందుకోసం పిల్లలు తమ మేజోళ్ళను వేలాడదీసి ఉంచుతారు. శాంతాక్లాజ్ వాటిలో బహ మతులను పెట్టి వెళ్తాడు. క్రిస్మస్ రోజున బంధువుల ఇళ్ళకు మిత్రుల ఇళ్ళకు వెళ్ళి ప్రేమాభిమానాలతో క్రిస్మస్ శుభాకాంక్షలు చెబుతారు. క్రిస్మస్ సంవత్సరానికి ఒక రోజున వస్తుంది కాబట్టి అది వచ్చేటప్పుడు ప్రేమాభిమానాలను సుఖ సంతోషాలను చాటుతుంది. క్రిస్మస్కు ముందుగా జిల్లా వ్యాప్తంగా సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్న విషయం పాఠకులకు తెలిసిందే. యేసు జన్మించి ఇప్పటికి రెండు వేల సంవత్సరాలు దాటిపోయినా ఆయనను

2 లో..

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:**
లోకరక్షకుడైన యేసుక్రీస్తు ప్రభు జన్మదిన సందర్భంగా క్రిస్మస్ పండుగను క్రైస్తవులు గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ పండుగకు క్రైస్తవులు తమ ఇళ్ళను, చర్చీలను చక్కగా అలంకరిస్తారు. వెదురు బద్దలతో రంగు కాగితాలతో, ఒక పెద్ద నక్షత్రాన్ని తయారు చేసి ఇంటి కప్పు మీద ఎత్తుగా పెడతారు. రాత్రి వేళ దీపాలంకరణతో ఇళ్ళు, చర్చీలు అందంగా తీర్చిదిద్దారు. ప్రతి ఇంట్లోను ఒక క్రిస్మస్ చెట్టును ఏర్పాటు చేస్తారు. ఇది ఈ పండుగ ప్రత్యేకత ఈ చెట్టును రంగు కాగితాలతోను, కాగితపు నక్షత్రాలతోను చిరుగంటలతోను చిన్న చిన్న గాప్రత్యేకత ఈ చెట్టును రంగు కాగితాలతోను, కాగితపు నక్షత్రాలతోను చిరుగంటలతోను చిన్న చిన్న। రాజు గోళాలతోను అలంకరిస్తారు. మరొక విశేషం ఉంది.



# రైతు సంక్షేమమే.. దేశాభివృద్ధికి నాంది

2 లో..

**యువత వ్యవసాయ రంగాన్ని ఎంచుకోవాలి**
**పంటకు గిట్టుబాటు ధర అవసరం**
**మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**

**కరీంనగర్, ప్రభాతవార్త:**
వ్యవసాయంపై ఆధారపడిన రైతుల క్షేమమే భారతదేశ అభివృద్ధికి నాంది అవుతుందని మాజీ గవర్నర్, కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. కరీంనగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో కిసాన్ జాగరన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కిసాన్ గ్రామీణ మేళాకు బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మూడు రోజులపాటు జరిగే మేళాను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మేళాలో ఏర్పాటు చేసిన పలు కంపెనీలకు చెందిన స్టాల్స్ ను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నేటి యువతీ యువకులు వ్యవసాయ రంగాన్ని ప్రధానవృత్తిగా ఎంచుకోవాలన్నారు. దేశంలో వ్యవసాయం చేసే వారి సంఖ్య ఎక్కువ ఉన్నప్పటికీ ఆదాయం మాత్రం తక్కువగా ఉంటుందన్నారు. పంట మార్పిడి పద్ధతులు, అధునాతన పరికరాలను ఉపయోగించి పంట దిగుబడిని పెంచాలన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందినప్పుడు మాత్రమే రైతు క్షేమం సాధ్యమవుతుందన్నారు. కిసాన్ గ్రామీణ మేల నిర్వాహకుడు, కిసాన్ జాగరన్ అధ్యక్షుడు పోల్సాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ వృత్తిపరంగా తాను న్యాయవాదిని అయినప్పటికీ, వ్యవసాయం పట్ల ఉన్నటువంటి



2 లో..

# గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం సత్వర వైద్యం అందించేందుకు చర్యలు

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**
**మచ్చుపేటలో 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన మంత్రి**

**ముత్తారం, ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం సత్వర వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో 108 అంబులెన్స్ ను బుధవారం మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజారోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో

# గీత దాటితే వేటు తప్పదు..

**పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చద్దు : డిజిపి శివధర్‌రెడ్డి**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వ శాఖలన్నింటిలో చక్కటి క్రమశిక్షణకు అంతకుమించిన వృత్తి నిబద్ధతతకు కట్టుబడి ఉండి,



2 లో..

# లోకరక్షకుడు క్రీస్తు జన్మదినం

(మొదటి పేజీ తరువాయి..)

కరుణ మూర్తిగా, దయామూర్తిగా నిత్యం ప్రార్ధనలు చేస్తున్నారు భక్తజనులు. రెండు వేల సంవత్సరాల క్రిందట రోమా సామ్రాజ్యాన్ని ఆగస్టస్ నీజర్ అనే చక్రవర్తి పరిపాలిస్తున్నాడు. ఆయన తన రాజ్యంలో ఎంత మంది ప్రజలు ఉన్నారో లెక్క వేయించాలనుకున్నాడు. అందుకు వీలుగా ప్రజలందరు ఎవరి స్వగ్రామాలకువాళ్ళు డిసెంబర్ 25తేదిలోగా వెళ్ళాని అజ్ఞాపించారు. అప్పుడు నజరేతు అనే పట్టణంలో మేరరీ, జోసఫ్ అనేవాళ్ళు నివసిస్తున్నారు. మేరీకి జోసెఫ్కు పెళ్ళికుదిరింది. ఇదిలా ఉండగా ఒక రోజున ఎ రేకి గాబ్రియల్ అనే దేవదూత కనపడి ఓ మేరీ నీవు దేవుని వలన అనుగ్రహం పొందావు నీవు కన్యగానే గర్భవతివి అవుతావు. నీవు ఒక కుమారుని కంటావు. అతనికి యేసు అని పేరు పెట్టు అతడు దేవుని కుమారుడు తన్ను నమ్మిన ప్రజలందరిని వాళ్ళ పాపాల నుండి రక్షిస్తాడు అని చెఎ స్పేడు. జోసఫ్ న్యాయవంతుడు భక్తుడు కనుక మేరీని ప్రేమతో ఆదరించాడు. జోసఫ్ స్వగ్రామం బెత్లహం అందుచేత వాళ్ళు రాజాజ్ఞను అనుసరించి బెత్లహముకు బయలుదేరారు. తీరా వాళ్ళు బెత్లహము చేరుకునే సరికి వాళ్ళకక్కడ ఉండటానికి వసతి దొరకలేదు. చివరకు ఒక సత్రపు యాజమాని తన పశువుల పాకలో ఉండనిచ్చాడు. అక్కడే మేరీ ఒక శిశువును ప్రసవించింది. ఆం ఆ ఊరికి ప్రక్కనున్న పొలాల్లో కొందరు పశువుల కాపరులు తమ గొర్రెల మందలను కాపలా కాస్తున్నారు. అప్పుడు ఒక దేవదూత ఆకాశం నుంచి వారి ముందుకు దిగి వచ్చాడు. ఆ దూత చుట్టూ ఉన్న వెలుగుకు గొర్రెల కాపరులు భయపడ్డారు. దేవదూత వాళ్ళతో భయపడకండి ఇదిగో మీకొక స 0తోషకరమైన శుభవార్త ఇవ్వాళ బెత్లహములోని ఒక పశువుల పాకలో, లోక రక్షకుడు పుట్టాడు. ఆయన అందరికీ ప్రభువు ఒక పసికందు పొత్తిగుడ్డలో చుట్టబడి, పశువుల తొట్టిలో పండుకొని ఉంటాడు. ఇదే మీకు అనవాలుఅతడే లోకరక్షకుడు అని చెప్పాడు. దేవదూత ఇలా చెబుతుండగా ఆకాశం నుండి దిగివచ్చిన దేవదూతలతో నిండిపోయింది. వాళ్ళంతా దేవునికి స్తుతీ గీతాలు పాడి మాయమైనారు. గొర్రెల కాపరులు హుటాహుటిన వెళ్ళి దేవదూత చెప్పిన పశువుల పాకను చేరుకున్నారు. అక్కడ పశువుల తొట్టిలో పడుకొని ఉన్న శిశువును, మేరీ, జోసప్లను చూశాం . వారు తాము చూచింది. దేవదూత తమకు చెప్పింది అందరికి తెలియజేశారు. అలా రెండు వేల సంవత్సరాల క్రిందట డిసెంబరు 24వ తేది అర్ధరాత్రి యేసు క్రీస్తు జన్మించాడు. అందుచేత ఆ మం నాడు అంటే డిసెంబరు 25వ తేది క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు పవిత్రంగా జరుపుతార . క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకోవడం అనవాయితీ .

# గీత దాటితే వేటు తప్పదు..

(మొదటి పేజీ తరువాయి..)

24గంటలు డ్యూటీనే దైవంగా భావించే పోలీసు వృత్తి ఈ సమాజంలో ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుంది. ఒక్కమాటలో చెప్పాలంటే పోలీస్లేని ఈ సమాజాన్ని ఊహించడం చాలా చాలా కష్టం. అలాంటిది పోలీస్ శాఖలో కొన్ని జిల్లాలలో, కొన్ని ప్రాంతాలలో కొంత మంది పోలీస్ అధికారులు పోలీస్ఠాణాలను పంచాయితీల అడ్డాలుగా మార్చి సివిల్ తగాదాలను సెటిల్ చేస్తూ పరోక్షంగా అక్రమార్జనకు పాల్పడుతున్నరన్న ఫిర్యాదులు రాష్ట్ర ప్రభుత్వానికి పోలీస్ ఉన్నతాధికార యంత్రాంగానికి అందడంతో ఒక్కసారిగా రాష్ట్ర పోలీస్ బాస్ డిజిపి శివధర్ రెడ్డి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ అంతర్గతంగా లేఖల ద్వారా హెచ్చరికలు జారీ చేసారు. పోలీస్ శాఖలో హోంగార్డు స్థాయి నుండి ఐపిఎస్ అధికారి వరకు ఏ స్థాయిలో ఉన్న అధికారులైన సివిల్ వివాదాల్లోను, కుటుంబ సంబందాలు, ఆస్తి విభజన, భూమి వివాదాలు, ఆర్థిక లావాదేవిల వంటి అంశాలలో తలదూర్చ కూడదని, ఎటువంటి సివిల్ పంచాయితీలో జోక్యం చేసుకుంటే తక్షణమే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఇక గీత దాటితే వేటు తప్పదని రాష్ట్ర వ్యాప్తంగా జారీ చేసిన ప్రత్యేక సర్క్యులర్లో కరీంనగర్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లతో పాటు హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ఉత్తర్వులు అందినట్లు తెలిసింది. సివిల్ వివాదాలు, సివిల్ కోర్టు పరిధిలోకి వస్తాయని, ప్రతి పోలీసుకు ఈ విషయం తెలిసి కూడా వాటిపై దృష్టి సారించి పోలీస్ స్టేషన్లను సెటిల్మెంట్ సెంటర్లుగా మార్చడం చట్టపరంగా తప్పని వీటిపై ప్రజల నుండి ఇలాంటి ఫిర్యాదులు వస్తే పార్టీలు, పంచాయితీలకు మళ్లించాలని డిజిపి శివధర్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం వివాదాలను పరిష్కరించిన స్టేషన్లు, అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ బాస్ తన లేఖలో వివరించారు. ఈ సివిల్ వివాదాల్లో తలదూర్చే అధికారులు ఏ స్థాయి వారైన ఎవరు మినహియింపు ఉండరని డిజిపి లేఖలో హెచ్చరించారు. ఇది ఇలా ఉండగా.. కరీంనగర్ జిల్లా పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో కొంత మంది అధికారులు ఒకరిద్దరు ఏజెంట్లను పెట్టుకుని పలు భూ వివాదాలు, రియలేస్టేట్ సెటిల్మెంట్లు పలు ప్రమాదాలలో ట్రాక్టర్లకు, మోటర్ సైకిళ్లకు, మరికొన్ని ఇతర వాహానాలకు ఇన్సూరెన్స్ లు లేకపోవడంతో ఆక్సిడెంట్ కేసులలో కొందరు అధికారులు అక్సిడెంట్ అయిన ఒక బండికి బదులు మరో బండిని నమోదు చేసినట్లు రాష్ట్ర ఉన్నతాధికారులకు ఇటీవల ఫిర్యాదులు అందినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలియవచ్చింది. స్టేషన్లలో పైరవీలు చేసే కింది స్థాయి సిబ్బంది, పై స్థాయి అధికారులపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలుస్తుంది. ఏదిఏమైన సమాజంలో పోలీస్ వృత్తి నిబద్దదత.. సామాజిక బాధ్యతగా తీసుకుని 24గంటలు విధులు నిర్వర్తిస్తున్నారు. కనుకనే శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# రైతు క్షేమమే దేశాభివృద్ధికి నాంది

(మొదటి పేజీ తరువాయి..)

మక్కువతో వ్యవసాయ రంగ అభివృద్ధికి తన వంతు చైతన్య కార్యక్రమాలు చేస్తున్నానని అన్నారు. కరీంనగర్ డేయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి తోడుగా పాడి పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజర్ మనోహర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం సత్వర వైద్యం అందించేందుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

కూడిన అంబులెన్స్ లు, శిక్షణ పొందిన సిబ్బందితో 108 సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరింత అత్యవసర సేవలు అందించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగంలో అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర వేణు, ఆర్డీఓ సురేష్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్, ముత్తారం మండల వైద్యాధికారి అమరేందర్ రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, 2డెరెక్టర్లు బుచ్చం రావు, సర్పంచ్ సిలివేరు జ్యోతి లక్ష్మణ్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ, ఉప సర్పంచ్ దొంతుల రాకేష్, నాయకులు గోవిందుల ఆనంద్, దుండె రాజేందర్, దుండె రాజయ్య, దుండె మహేష్ తదితరులున్నారు.

# మామూళ్ల మయం.. అక్రమాల నిలయం

## రవాణా వ్యవస్థకు పట్టిన అవినీతి తుప్పు

## రామగుండం ఏం తక్కువ కాదు?...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రవాణా శాఖలో నాటుకుపోయిన అవినీతి వలయం ఒక్కసారిగా కదిలింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో మహబూబ్నగర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ కిషన్ నాయక్ అరెస్టుతో, రాష్ట్రవ్యాప్తంగా రవాణా కార్యాలయాల్లో కలవరం మొదలైంది. రూ.250 కోట్లకు పైగా అక్రమాస్తులు, కిలో బంగారం, రూ.1.37 కోట్ల నగదు వెలుగులోకి రావడం ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి ఏ స్థాయిలో ఉందో మరోసారి ప్రశ్నార్థకంగా మార్చింది. ఈ ప్రకంపనలు మహబూబ్నగర్కే పరిమితం కాలేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం రవాణా కార్యాలయాల వరకూ భయం పాకింది. "నెక్స్ట్ ఎవరు?" అన్న చర్చ అధికార వర్గాల్లో మోగుతోంది. కిషన్ నాయక్తో గతంలో పనిచేసిన అధికారులు, ఆయనకు సన్నిహితంగా ఉన్న నెట్వర్క్పై ఏసీబీ దృష్టి పెట్టినట్లు సమాచారం......

### అక్రమాల 'గేర్లు'.. వసూళ్ల 'రూట్లు'..



పారిశ్రామిక ప్రాంతాలైన రామగుండం, పెద్దపల్లిలో భారీ వాహనాల రాకపోకలు అధికం. ఇదే కొందరు అధికారులకు ఆదాయ వనరుగా మారిందన్న ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి.

### పర్మిట్లు – ఫిట్నెస్ దందా:

లారీలు, టిప్పర్లు, ట్రాన్స్ పోర్ట్ వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్లు, పర్మిట్ల మంజూరులో మామూళ్లు తప్పనిసరిగా మారాయన్న విమర్శలు ఉన్నాయి. కిషన్ నాయక్ తరహాలోనే కొందరు అధికారులు బినామీల పేర్లతో రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టారన్న ప్రచారం జోరందుకుంది.

### ఫైళ్ల తారుమారు:

.......డీటీసీ అరెస్టు వార్త వెలువడిన వెంటనే, కొన్ని కార్యాలయాల్లో పాత ఫైళ్లను సర్దుబాటు చేయడం, రికార్డులు 'క్లీన్' చేయడం మొదలైందన్న సమాచారం ఏసీబీకి చేరినట్లు తెలుస్తోంది.

### ఏసీబీ నిఘా.. వలయం విస్తరిస్తుందా?....

కిషన్ నాయక్ కేసులో విచారణ ముందుకు సాగుతున్న కొద్దీ కొత్త లింకులు బయటపడుతున్నాయి. ఆయనతో కలిసి పనిచేసిన అధికారులు, అక్రమ వసూళ్ల రూట్లపై ఏసీబీ ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. రామగుండం రీజియన్లో అక్రమంగా వాహనాలు నడిపిస్తున్న యజమానులు – అధికారుల మధ్య ఉన్న సంబంధాలపై నిఘా వర్గాలు సమాచారం సేకరిస్తున్నాయి. పెద్దపల్లి జిల్లాకు చెందిన కొందరు అధికారుల పేర్లు కూడా విచారణలో వినిపిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

### సామాన్యుడిపై మామూళ్ల భారం....

లైసెన్స్ కోసం వచ్చే సామాన్యుడి నుంచి, వేలాది వాహనాలు నడిపే ట్రాన్స్ పోర్ట్ యజమానుల వరకూ.. "అదనపు రుసుము" చెల్లించనిదే పని కదలని పరిస్థితి నెలకొన్నదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కార్యాలయాల చుట్టూ తిరిగే మధ్యవర్తులే వ్యవస్థను నియంత్రిస్తున్నారన్న ఆగ్రహం వాహనదారుల్లో వ్యక్తమవుతోంది.

కిషన్ నాయక్ అరెస్టుతో రవాణా శాఖలో అవినీతి తెరపైకి వచ్చింది. కానీ ఇది ఆరంభమా? లేక ఒక్కరితోనే కథ ముగిసిపోతుందా? పెద్దపల్లి, రామగుండం రవాణా కార్యాలయాల్లో నిజమైన ప్రక్షాళన జరుగుతుందా? అన్న ప్రశ్నలకు సమాధానం రావాలంటే.. ఏసీబీ తదుపరి అడుగులకే ఎదురుచూడాల్సిందే.

# ఆయిల్ పామ్ అన్ని కాలాలకు అనుకూలం

- మెరుగైన దిగుబడి... అధిక ఆదాయం
- ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- బోయినపల్లిలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

**వేములవాడ, ప్రభాతవార్త:**

ఆయిల్ పామ్ సాగు అన్ని కాలాలకు అనుకూలంగా ఉంటుందని, నాలుగో ఏడాది నుంచి అధిక దిగుబడి, ఆదాయం వస్తుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు ఉద్యానవన, వ్యవసాయ, సహకార శాఖ ఆధ్వర్యంలో బోయినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా ఆ మండలానికి చెందిన రైతులు ఆయిల్ పామ్ సాగు చేసిన విధానం, పంట ఉత్పత్తి, ఆదాయం, అంతర పంటల సాగుపై తెలియజేశారు. ఆయిల్ పామ్ మొక్కలకు సబ్సిడీపై ఇచ్చారని, అంతర పంటల సాగు, ఎరువులు, మొక్కల యాజమాన్యానికి ప్రతి ఏడాది డబ్బులు అందించారని వివరించారు. అనంతరం ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్‌లో స్వయం సంవృద్ధి సాధించేందుకు ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లాలోనే ఆయిల్ పామ్ మొక్కల నర్సరీ ఉందని, ప్రభుత్వం ఒక్క మొక్కకు రూ.193 సబ్సిడీ ఇస్తుందని, రైతులు



ఒక్కొ మొక్కకు కేవలం రూ.20 చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు సబ్సిడీపై ఇస్తుందని వివరించారు. అవగాహన సదస్సు ముగిసిన వెంటనే పలువురు రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. వారు ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తామో వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆరైతులను ఇన్‌ఛార్జి కలెక్టర్ అభినందించారు. రైతులు మండలంలో సాగు చేసిన వారి నుంచి స్ఫూర్తి పొంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహశీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ నల్ల మోహన్, రైతులున్నారు.

# దళిత వాడలో వాటర్ ప్లాంట్

ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలుపుకున్న సర్పంచ్

ప్లాంటు ఏర్పాటుకు స్థల పరిశీలన

రూ. 1.50 లక్షల విరాళం



**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన మాటను సర్పంచ్ గా గెలుపొందిన తర్వాత నిలబెట్టుకున్నాడు. దళితవాడలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసంరూ. 1.50 లక్షల విరాళాన్ని అందజేశాడు. మండలంలోని సుద్దాల గ్రామ సర్పంచ్ కుంటేలి నాగరాజు దళితవాడలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం బుధవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయ ఆయన మాట్లాడుతూ దళిత వాడలో మంచినీటి కోసం గత కొంత కాలంగా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అన్నారు. గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్ కు ఒక కిలోమీటర్ దూరం ఉండటంతో వృద్ధులకు, మహిళలకు ఇబ్బంది పడ్డారాని అన్నారు. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు స్వంత డబ్బు తో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు. రూ.1. 50 లక్షలతో నూతన ప్లాంట్ సామాగ్రి తీసుకొచ్చి స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ప్లాంటు నిర్మాణం చేపట్టి ఈ కాలనీవాసులకు మంచినీటి ని అందిస్తామన్నారు. ఆయన వెంట ఉపసర్పంచ్ శ్రీరామోజుసాయి,వార్డు సభ్యులు వంగాల ప్రణీత,వడ్లురి జనవ్వ, ఎరవెల్లి విజయ్, కుంటెల్లి జమున, బుర్ర రమేష్, ఉప్పుల మమత, బాధవేణి కనుకులు, నీరటి వంశీ, మాసం బాబు, సెక్రటరీ అభిలాష్,మాజీ ఎంపీటీసీ కాశవేణి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయండి



## -మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త;**

రాజకీయాలకు అతీతంగా, ఐక్యమత్యంతో నాగారం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు పిలుపునిచ్చారు.ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన తన సొంత గ్రామమైన కోనరావుపేట మండలం నాగారం పాలకవర్గ సభ్యులు బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసమావేశంలో సర్పంచ్ అప్పల నాగభూషణం, ఉపసర్పంచ్ కీర్తనతో పాటు వార్డు సభ్యులు గ్రామ సమగ్ర అభివృద్ధిపై సాగర్ జీ తో సుదీర్ఘంగా చర్చించారు.గ్రామంలోని మోలిక సదుపాయాలు, రహదారుల పరిస్థితి, పారిశుద్ధ్య నిర్వహణ మరియు తాగునీటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆయన పాలకవర్గానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాగర్ జీ తోమాట్లాడుతూ..రాజకీయ పార్టీలను పక్కనపెట్టి, గ్రామాభివృద్ధి కోసం అందరూ ఒక్కటిగా పనిచేయాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకమైన పాలన అందించినప్పుడే గ్రామం నిజమైన ప్రగతిని సాధిస్తుందన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీఇచ్చారు.అనంతరం నూతన పాలకవర్గ సభ్యులను ఆయన శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్,గంగయ్య,రామచంద్రం, లక్ష్మణ్, ప్రశాంత్‌లతో పాటు గ్రామస్తులు భాస్కర్ రావు, భూమయ్య,కీసరి శ్రీనివాస్, గడప రమేష్, శేఖర్, భూమేష్ లున్నారు.

# పశువులకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని వెల్ది, లలితాపూర్, చెంజర్ల, ముంజంపల్లి, గంగిపల్లి గ్రామాలలో బుధవారం గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యులు డాక్టర్ సుష్మిత రెడ్డి, డాక్టర్ అరవింద రెడ్డి మాట్లాడుతూ పలు గ్రామాలలోని 6500 పశువులకు మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఓదెల యాదవ్, సర్పంచులు నందగిరి కనకలక్ష్మి రవీంద్ర చారి, పెంచాల కిషన్ రావు, వాల ప్రదీప్ రావు,గొల్లన కనకవ్వ, పుల్లూరి శారద, గ్రామాల ఉపసర్పంచ్ లు బత్తిని కుమార్ గౌడ్, గడ్డి గణేష్, రుద్రవరం సాయికుమార్, మర్రి కుమారస్వామి, ఎదుమాల సంపత్ పశువైద్య సిబ్బంది సంధ్యారాణి, మమత,పోచయ్య, కనకయ్య,అనిత, మల్లయ్య,కొమురమ్మ, మరియా,నాగేశ్వర్, రైతులు పాల్గొన్నారు.



# కార్మికుల సంక్షేమమే చల్మెడ లక్ష్యం

ఆటో డ్రైవర్లకు ప్రమాద-ఆరోగ్య బీమా కార్డుల పంపిణీ

**ప్రభాతవార్త కొనరావుపేట:**



ఆటో కార్మికుల సంక్షేమమే చల్మెడ లక్ష్మీ మనరసింహారావు లక్ష ్యమని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మల్యాల దేవయ్య స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ ఆటో డ్రైవర్లకు భరోసా కల్పిస్తూ జీవిత బీమా, ఆరోగ్య బీమా పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. కార్మికుల భద్రత, ఆరోగ్యం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బొజ్జ మల్లేశం అరవింద రావు సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, వంశీ రావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన ముస్లిం కమిటీ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్

## -పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముస్లిం కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ హుస్సేన్ నాయకులు సయ్యద్ ఇమామ్, షేక్ బాషా శేక్ అబ్దుల్ మెట్టు,జాఫర్, మోలాన,జిలాని,కరీం సుమారు 100 మంది రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, సీనియర్ నాయకుడు బండ నర్సయ్య, నాయకులు తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**వేములవాడ అర్బన్ ప్రభాతవార్త:**



వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు..వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కలలు సాకారం అవుతున్నయని అన్నారు..ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు ..ఇందిరమ్మ ఇళ్లు పథకం వల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తున్నాయని,ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆకాంక్షి ంచారు..

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కథలాపూర్ ప్రభాతవార్త**

నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాలకవర్గం ప్రజలకు దగ్గరగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం కథలాపూర్ నూతనంగా ఎన్నికైన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ న్యావనంది శేఖర్. ఉపసర్పంచ్ చిట్పల్లి ప్రసాద్ లు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో సర్పంచులను పాలకవర్గాన్ని ఎన్నుకున్నారని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన పాలకవర్గానికి సూచించారు. గ్రామంలో ఎలాంటి పనులున్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం దేశంలోఏ ప్రభుత్వం చేపట్టలేదని ఇది ఒక్క తెలంగాణ లో రేవంత్ రెడ్డి సర్కారు మాత్రమే చేపట్టిందన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇవ్వడం నిరంతర ప్రక్రియ అని ఆయన అన్నారు. కథలాపూర్ మేడిపల్లి. భీమారం మండలాల వరప్రదాయని. కలిగోట సూరమ్మ ప్రాజెక్టు ఈ ప్రాంతాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో మంజూరు చేసిన తొలి విడత 9 ప్రాజెక్టుల్లో సూరమ్మ ప్రాజెక్టు ఒకటని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మూడు మండలాల్లో మొత్తం 40 ఒక్క వేల ఎకరాలు సాగులోకి వస్తాయని .మరో



సంవత్సరంలో మూడు మండలాలకు ఎల్లంపల్లి ప్రాజెక్టు నీరును అందిస్తామని ఆయన అన్నారు. సర్పంచ్ న్యావనంది శేఖర్ ఉప సర్పంచ్ చెట్పల్లి ప్రసాదులు మాట్లాడుతూ ప్రజలు తమపై ఎంతో నమ్మకంతో ఇంత చిన్న వయసులో. గ్రామ అభివృద్ధి తమ భుజస్కందాలపై పెట్టారని. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో గ్రామంలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సభాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతి నాగరాజు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్. వెలిచాల సత్యనారాయణ , ధనుంజయ్. చెదలు సత్యనారాయణ. సిరికొండ సర్పంచ్ ముధం రవి. తుర్తి. పెగ్గిర్ల సర్పంచులు వివిధ గ్రామాల నాయకులు వార్డు సభ్యులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో భక్తులు, ఆంజనేయ స్వాముల సౌకర్యార్థం 96 గదులు, 2000 మంది స్వాముల దీక్ష విరమణ మండపం కొరకు టిటిడి నుండి రూ.35 కోట్ల 19 లక్షల నిధులు మంజూరు చేయించిన జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు తెలంగాణ ప్రజల అందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ పాలాభిషేకం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు, కోరుట్ల నియోజకవర్గ పిఓసి వోద్నాల రామారావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారికి ఇష్టమైన దేవుడు కొండగట్టు అంజన్నకు ఇంతటి గొప్ప అభివృద్ధి కార్యాన్ని అతి తక్కువ సమయంలో విజయవంతం చేయించడం సంతోషకరమని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కేవలం ఒక గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ సాధ్యమని కొనియాడారు. సనాతన ధర్మ పరిరక్షణ సమితి నుండి ప్రకాష్ మాట్లాడుతూ హిందూ దేవాలయాలను పరిరక్షించడానికి జన్మెత్తిన కలియుగ అభినవ కృష్ణ దేవరాయలు అని కొనియాడారు. దేశంలో ఏ ప్రభుత్వ ఆధీనంలో లేనటువంటి చర్చిలు, మసీదులు వలె హిందూ దేవాలయాలను కూడ దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి విముక్తి కల్పించాలన్నారు. ఈ ఈశ్వర్ నగర్ ఉప సర్పంచ్ బాసవేణి రమేష్, గుమ్లాపూర్ వార్డు మెంబర్ సురేష్, మాచపూర్ వార్డు మెంబర్ అరవింద్, జనసైనికులు సాయికృష్ణ, విజయ్, సురేష్, శశి, కరుణాకర్, సంపత్, రంజిత్, ప్రశాంత్, అనిల్, అభినవ్, కళ్యాణ్, కిషోర్, సంజీవ్, గణేష్, భీమరాజ్, రిశ్వంత్, రాకేష్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.




## నట్టల నివారణ మందుల పంపిణీ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



మండలంలోని సర్వరాజ్ పూర్ గ్రామంలో గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులను గ్రామ సర్పంచ్ నత్తి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తుగా ఈ నట్టల నివారణ మందులు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారి భుమేష్, మాదాపూర్ పశువైద్యశాల డాక్టర్ హిమజ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ కె. రమేష్ , గొర్రెల పెంపకం దారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బులియన్ మార్కెట్ అధ్యక్షునికి ఆత్మీయ సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయం ఆవరణలో ఉన్న బులియన్ మార్కెట్ భవన్లో బులియన్ మార్కెట్ ( బంగారు వ్యాపార సంఘ) అధ్యక్షునిగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికై విజయం సాధించిన బెజ్జారపు పెద్దోళ్ల శ్రీనివాస్ ను బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్వర్ణకార సంఘ సభ్యుల ఉన్నతికి నిరంతరం కృషి చేయడంలో ముందు వరుసలో ఉన్న శ్రీనివాస్ అభినందనీయన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో స్వర్ణకార సంఘ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి కనపర్తి సత్యనారాయణ స్వర్ణకార సంఘ కోరుట్ల పట్టణ మాజీ అధ్యక్షులు వేగ్యారపు శ్రీరాములు, బెజ్జరపు రాజగంగారం, శ్రీరామోజు అజయ్ కుమార్ బిజ్జారపు శ్రీరాములు, దురిశెట్టి శ్రీనివాసచారి, అక్కినేపెల్లి శ్రీనివాస్, అక్కినేపెల్లి వెంకటరమణ, తాడూరి రమేష్, తోగిటి గంగాధర్, పురుషోత్తం, కొండోజి మహేష్, కృష్ణమాచారి కొండోజు వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు .

## ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక..

### ..విలేకరుల హక్కుల కోసం అహర్నిశలు కృషి



**మేడిపల్లిభీమారం, ప్రభాతవార్త :** ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎదులాపురం దయాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నీలగిరి ప్రవీణ్ రావ్, మామిడి ఆంజనేయులు, సెక్రటరీగా ధూమాల ప్రేమ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా ఎండి రహీం, కోశాధికారిగా అందే అశోక్, గౌరవ సలహాదారుడిగా రఫీ ఎండి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పాలెపు రమేష్, చిరు మల్ల వజ్రాలింగం, ధూమాల అనిల్ కుమార్, ఎలుమలపల్లి చిరంజీవి, చింతకింది లక్ష్మీపతి తదితరులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో విలేకరుల హక్కుల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం ప్రభుత్వ విధానాల మధ్య విలేకరులు సారథుల్లా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రతి జర్నలిస్టు తమ వృత్తి నైతిక విలువలను మరచిపోకుండా, నిజాయితీతో, నిబద్ధతతో పని చేస్తూ సమాజాన్ని చైతన్యవంతం చేయాలన్నారు.

## చంద్రబాబు నాయుడుపై విష ప్రచారం మానుకోవాలి



**కోరుట్ల, ప్రభాతవార్త :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చంద్రబాబుపై చేస్తున్న విష ప్రచారం మానుకోవాలని కోరుట్ల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన విలే కరులతో మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్ర బాబు నాయుడు పై రాజకీయ లబ్ధి కోసం ప్రతిసారి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశావో చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్న నీవు ప్రతిసారి రాజకీయ లబ్ధి కోసం టిడిపిని విమర్శించడం ఏంటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఎండి రఫీ ఉద్దీన్, కొక్కుల మహదేవ్, బాదం మోహన్, అభి నదీమ్ శ్రీనివాస్ అలాగే తెలుగు మహిళా నాయకురాలు కనుకుంట్ల దివ్య, జ్యోతి, వాణి, విజయలక్ష్మి, రుచిత, పద్మ, శాంతి, రాణి పాల్గొన్నారు.

## కమలాపూర్ మండలంలో రైతుల ఆవేదన

**కమలాపూర్, ప్రభాత వార్త:** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట రైతులు తెల్లవారుజాము నుండి క్యూ లైన్లలో నిలబడి యూరియా కోసం వేచి చూస్తున్నారు. గతంలో మాదిరిగానే చెప్పులు, ఆధార్ కార్డులు లైన్లలో పెట్టి, గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు ముందు చూపు లేక రైతులను ఇబ్బంది పెడుతున్నారని మీడియా ముందు వారి గోడు వెళ్లి బుచ్చుకున్నారు. పనులన్ని వదిలేసుకొని యూరియా కోసం వేచి ఉండాల్సి వస్తుందని, అన్ని గ్రామాల్లో యూరియా సరఫరా చేస్తే మాకు ఇంత ఇబ్బందులు, రవాణా ఖర్చులు తప్పుతాయని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం మరోసారి కొట్టొచ్చినట్టు కనపడుతుందని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరా ఇబ్బందులు తొలగించడానికి ఆన్లైన్ అప్ తీసుకువచ్చిన విషయం విదితమే. రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అప్ నీ ఇంప్లిమెంట్ చేస్తే ఈ తిప్పలు తప్పుతాయని రైతులు అంటున్నారు. రైతులు తమ ఇబ్బందులను తెలియజేస్తూ, ప్రభుత్వం నుండి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అన్ని గ్రామాల్లో యూరియా సరఫరా చేయడం, రవాణా ఖర్చులు తగ్గించడం, ఆన్లైన్ అప్ పూర్తి స్థాయిలో ఇంప్లిమెంట్ చేయడం వంటి చర్యలు తీసుకుంటే రైతుల ఇబ్బందులు తొలగిపోతాయని వారు భావిస్తున్నారు.

## బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం నాగపల్లి గ్రామానికి చెందిన వేగోళపు సత్తయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులను మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బుధవారం పరామర్శించారు. సత్తయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే రామాయపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దేవుని రజిత శ్రీనివాస్ తండ్రి లక్ష్మయ్య మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, ఆరెల్లి కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## నూతన సర్పంచ్‌కు గౌడ కులస్తుల సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం ముస్యాల నూతన సర్పంచ్ సుంకరీ మహేందర్, ఉపసర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ, వార్డ్ మెంబర్ నరసయ్యను గ్రామ గౌడ కులస్తులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నర్సా గౌడ్, రాములు, తాటి శీను, తిరుపతి, అనుదీప్ తదితరులు ఉన్నారు.

## పోలీసులపై దాడి చేసిన యువకుడిపై కేసు నమోదు

### -డ్యూటీ లో ఉన్న హోంగార్డ్ తల, ట్యాబ్ పగిలింది

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి పోలీసులపై దాడి ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బ్లూ కోల్ట్స్ విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ విజేందర్, హోంగార్డ్ రఘురామరాజు డయల్100 కాల్‌కు స్పందించి బస్టాండ్ సమీపంలోని మల్లమ్మ ఇంటికి వెళ్లి వివాదాన్ని పరిష్కరించి తిరిగి వెళ్తుండగా, మల్లమ్మ ఇంటి దగ్గరలోని సందెవేని సతీష్ కుమార్ తన భార్యపద్మ తో గొడవపడి ఆమెను కొట్టబోగా ఆమె బయటకు పరిగెత్తుకు రాగా ఆమెను వెంబడించి వచ్చి అక్కడున్న పోలీసు వారిని చూసి తన గురించే వచ్చినారని అనుమానపడి పోలీసు వారిని నానా బూతు మాటలు తిట్టుచుండగ ఈ ఘటనను నమోదు చేయుటకుహోంగార్డ్ ప్రభుత్వ ట్యాబ్‌లో వీడియో తీసేందుకు ప్రయత్నించగా, ఆగ్రహించిన సందేవేని సతీశ్ హోంగార్డును చంపాలనే ఉద్దేశంతో కర్రతో హోంగార్డ్ తలపై బలంగా దాడి చేయగా తలకు బలమైన రక్త గాయాలయ్యాయి. ఘటనలో ప్రభుత్వ ట్యాబ్ ధ్వంసమైంది. విజేదర్ కానిస్టేబుల్ ఇట్టి సంఘటనను తన సెల్ఫోన్లో వీడియో తీయిచుండగా సతీష్ కుమార్ అతనిని కూడా గాయపరచాలని ఉద్దేశంతో పెద్ద బండ రాయి ని తీసుకొని అతనిపై ఎత్తేయగా అతను గమనించి పక్కకు జరగగా ప్రమాదం తప్పినది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్ సాయికృష్ణ తెలిపారు.

## రత్నాపూర్ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌కు రజక సంఘం సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పల్లె ప్రతిమ పీవీ రావు, ఉప సర్పంచ్ బాద్రపు ప్రవళిక ప్రశాంత్‌ను రజక సంఘం నాయకులు బుధవారం పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తమ సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగేల్లి సాంబయ్య, మండల ప్రెసిడెంట్ ధర్మల రాజయ్య, రత్నాపూర్ రజక సంఘం ప్రెసిడెంట్ ధర్మల సంజీవ్ కుమార్, సభ్యులు బండి ఆనంద్, సొమారపు కనకయ్య, ధర్మల భూమయ్య, ధర్మల సదయ్య, ధర్మల తిరుపతి, రేగల్ల కుమార్, భూతుకురి శ్రీను, ధర్మల మహేష్, ధర్మల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గెలిచారు.. కోతులను పట్టేస్తున్నారు

### కోతుల బెడదనుండి విముక్తి కల్పిస్తున్న సర్పంచ్

చిగురుమామిడి, ప్రభాత వార్త:



ఇటీవల జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కోతుల పట్టించి సమస్య తీరుస్తా ఓటు వేసి గెలిపించండి అంటూ ఇచ్చిన హామీ మేరకు చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఏరియాతోపాటు చిగురుమామిడి బస్టాండ్ ఏరియాలో ఒకేరోజు దాదాపు 150 కోతులను తమ స్వంత ఖర్చులతో పట్టించారు. అధికార బాధ్యతలు చేపట్టగానే ఎదురవుతున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన కోతుల బెడదను పరిష్కరించేందుకు చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ కంకణం కట్టుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తెల్లవారితే కోతులతో, ప్రజలు, విద్యార్థులు, రైతులు నానా ఇబ్బందులు పడుతున్న తీరును చూసి ఎన్నికల్లో హామీ ఇచ్చారు. మండల కేంద్రానికి నిత్యం మండలంలోని 17గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తు పోతుంటారు. రోడ్లపై వెళ్లకుండా నిత్యం దాడులకు పాల్పడుతూ మండల ప్రజలను సైతం కోతులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరి సహకారంతో చిగురుమామిడి మండల కేంద్రాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు ముందుకు వెళ్తున్నామని చెప్పారు. మండల కేంద్రంలో కోతుల బెడద లేకుండా వారం రోజులపాటు పూర్తిస్థాయిలో పట్టిస్తామని చెప్పారు. పట్టుకున్న కోతులను గోదావరిఖని బసంత్ నగర్ అడవుల్లో వదిలేసేలా చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి శ్రీ, మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, వార్డు సభ్యులు చెరుకు సమ్మయ్య, మాజీసింగిల్ విండో డైరెక్టర్ ముద్రకొల రాజయ్య, బెజ్జంకి రాంబాబు, చెరుకు సంజీవ్, రాజు, పెనుకుల శ్రీనివాస్, చెరుకు రాజనర్సు, కాశవేణి శ్రీనివాస్, బూరుగు రాజయ్య, సురేష్, తాళ్లపల్లి అరవింద్, ఉల్లెంగుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు రైజింగ్ సన్ విద్యార్థి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి సీనియర్ నెట్ బాల్ పోటీలకు పెద్దపల్లిలోని రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి రేహాన్ ఎంపికయ్యాడు. ఈనెల 22వ తేదీన సెంటినరీ కాలనీలోని వాణి స్కూల్లో జరిగిన సీనియర్ జిల్లా నెట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. దీంతో ఈ నెల 25, 26, 27 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేశవసముద్రంలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయుడు హకీవ్ ఖాన్ విద్యార్థిని అభినందించారు.

## వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు

### ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణు జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, వినియోగదారులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పకుండా రసీదు తీసుకోవాలని సూచించారు. మార్కెట్లో ఎటువంటి వస్తువు కొన్న అప్రమత్తంగా ఉండాలని, తమకు ఎదురైన సమస్యలను కన్స్యూమర్ ఫోరం దృష్టికి తీసుకువెళ్లాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మనం చెల్లించిన మొత్తానికి నాణ్యమైన వస్తువులను పొందడం వినియోగదారుల హక్కు అని, వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉంటే నష్ట పోకుండా ముందు జాగ్రత్త పడవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ వినియోగదారుల ఫోరం అధ్యక్షులు కే ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేతన సోనీ, పౌర సరఫరాల శాఖ అధికారి కే.శ్రీనాథ్, స్టేట్ లీగల్ సెల్ అధ్యక్షులు వరలక్ష్మి శ్రీ, ఫుడ్ ఇన్స్పెక్టర్ అరవింద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి శిక్షణలతో ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలి

### సింగరేణి ఆర్జీ 3 జీఎం నరేంద్ర సుధాకర రావు



**రామగిరి, ప్రభాతవార్త:** సింగరేణి సేవా సమితి నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని సింగరేణి ఆర్జీ 3 జీఎం నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, వెంకటలక్ష్మి శ్రీ నాగేశ్వర రావు అన్నారు. బుధవారం సెంటినరీ కాలనీలోని సింగరేణి సేవా భవన్‌లో టైలరింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ తదితర విభాగాలలో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సాధించి, ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎంవి సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణ తదితరులున్నారు.

## శరవేగంగా రహదారి విస్తరణ పనులు

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండలంలోని 163 వ జాతీయ రహదారి నుండి రాఘవపట్నం ద్వారా మేడారం రహదారిని కలిపి రహదారి విస్తరణ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. గురువారం రాఘవపట్నం సర్పంచ్ కోరం రామ్మోహన్ కొబ్బరికాయ కొట్టి రహదారి విస్తరణ పనులను పూజా కార్యక్రమంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామ్మోహన్ మాట్లాడుతూ, మూడు కిలోమీటర్ల దూరం సుమారు 7 కోట్ల50 లక్షల వ్యయంతో, ఈ రహదారి విస్తరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జాతర నిర్వహణ వరకు తాత్కాలికంగా విస్తరించి అనంతరం శాశ్వత విస్తరణ పనులను ప్రారంభిస్తారని అన్నారు. అంతేకాక మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ రహదారిని డబుల్ లైన్ రహదారిగా నిర్మించి సెంట్రల్ లైటింగ్ తో విస్తరిస్తే మరింత బాగుంటుందన్న ఆలోచనతో ఉన్నారని గేయాన్ని మరింత పెంచి ఈ పనులను పూర్తి చేసేందుకు కార్యచరణ జరుగుతుందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, గుత్తేదారి సూరపనేని నాగేశ్వరావు, ఉప సర్పంచ్ సుదీర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కంటెం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట మొరంను ఆపే అధికారులే కరువయ్యారా



ప్రకృతి పర్యావరణానికి హాని కలిగిస్తూ

ఏపుగా పెరిగిన చెట్లను సైతం కూల్చేస్తూ.

టిఆర్పి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ ఆకుల హన్మాన్లు,

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:** గుట్ట మొరంను ఆపే అధికారులే కరువయ్యారా మెట్పల్లి పట్టణ శివారులలో అక్రమానికి గురవుతున్న కుందేళ్ళ గుట్టను తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల హన్మాన్లు తో పాటు ముఖ్య నాయకులు కలసి బుధవారం గుట్టలను సందర్శించారు. కుందేళ్ళ గుట్టల నుండి ప్రతి నిత్యం వందలాది ట్రాక్టర్ల ట్రిప్పుల మొరం ను అక్రమార్కులు తరలిస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు కోట్లలాది రూపాయల ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న పట్టించుకున్న పాపాన పోనీ అన్ని పార్టీల నాయకులు , మెట్పల్లి పట్టణం లోకి ఒక్క ట్రాక్టర్ మొరం రావాలన్నా రహదారిపై ఉన్న ప్రభుత్వ ఆఫీస్ ముందు నుండే రావాలి అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం ఏంటని ఆకుల హన్మాన్లు, ప్రశ్నిస్తున్నారు ప్రభుత్వ మరియు ప్రజాధనాన్ని భూ అక్రమార్కులు విచ్చలవిడిగా దోచుకో పోతున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రజ ధనాన్ని పగలు, రాత్రి తేడా లేకుండా కొల్ల గొడుతున్న చూసి చూడనట్టు వ్యవ హరించడం పై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ అధికారులు ధృతరాష్ట్ర పాత్ర వహిస్తున్నారని ఆకుల హన్మాన్లు ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ప్రజల మరియు ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడితే తెలంగాణ రాజ్యాధికార పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రజా సమస్యలు ప్రభుత్వ ఆస్తుల సమస్యల పై తీవ్రంగా పోరాటం చేస్తామని జిల్లా అధికారి మైనింగ్ అధికారి అక్ర మార్కులపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అక్రమానికి గురవుతున్న కుందేళ్ళ గుట్టను తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య నాయకులతో బుధవారం సందర్శించారు. ఏది ఏమైనప్పటికీ ప్రజాధనాన్ని కాపాడే బాధ్యత అధికారులపై ఉందన్నారు.

మెట్‌పల్లి వార్త



## ఘనంగా నేషనల్ కన్స్యూమర్ రైట్స్ డే

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :**



నేషనల్ కన్స్యూమర్ రైట్స్ డే సందర్భంగా మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని కన్స్యూమర్లకు బుధవారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ పోలీస్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం పురాతన సంస్కృతికి నిలయం

### శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి



**జమ్మికుంటహుజూరాబాద్, ప్రభాత వార్త:** భారతదేశం పురాతన సంస్కృతికి నిలయమని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని వెంకట్ సాయి గార్డెన్ లో ప్రజ్ఞా వికాస తరంగిణి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు విలువలు విద్య పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జీయర్ స్వామి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య భారతీయ సంస్కృతికి చిహ్నం లాంటిదని, వాటిని మనం కొనసాగించాలని అన్నారు. బ్రిటిష్ వారి కాలంలో మెకాలే విద్య విధానం ఉండడం వల్ల అప్పటి యువకులు జ్ఞాన సమపార్జన పెద్దగా సంపాదించుకోలేకపోయారని, కేవలం ఉద్యోగం కోసం మాత్రమే అవసరమయ్యేదని అన్నారు. భారతీయ విద్యా విధానం, నైతిక విలువలకు, జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని పెంచే విధంగా ఉందని అన్నారు. భారతీయ విద్యా విధానంలో పిల్లలకు బాల్యం నుండే బాధ్యతలు, హక్కులు, విధులు నేర్పడమే కాకుండా నైతికత నేర్పుతున్నారని అన్నారు. శాస్త్రీయ విజ్ఞానం పెరిగిపోయిన సమయంలో కూడా భారతీయ విజ్ఞానం తన ప్రభావం తగ్గలేదన్నారు. మన సంస్కృతికి మూలమైన భగవద్గీతలో చెప్పిన అనేక విషయాలు సమాజంలో మంచిని తెలుపుతున్నాయని అన్నారు. కేవలం మార్కుల కోసమే కాకుండా వాస్తవమైన జ్ఞానాన్ని పిల్లలు విద్య ద్వారా పొందాలని, మానవత్వం, మానవతా విలువలు కలిగి ఉన్న నేటి పిల్లలు మంచి పౌరులుగా మారుతారని అన్నారు. భక్తితో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కూడా పాటించాలని, దానివల్ల మనిషి యొక్క జన్మ సార్థకతమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞా వికాస తరంగిణి రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ... విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజంలో మేలు చేసే వ్యక్తులుగా మారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు ముసిపట్ల తిరుపతి రెడ్డి, సంపత్ రావు, వకులాభరణం వెంకటేశ్వర్లు, బద్దుల రాజ్ కుమార్, పి. రవీందర్ రెడ్డి, ఎం. ప్రసాద్, ఏ. మహిపాల్ రెడ్డి, రమణారెడ్డి, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**-- ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు....**

హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజను



సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీయర్ స్వామి మాట్లాడుతూ ధనుర్మాస కాలంలో భక్తులు కోరుకున్న కోరికలను భగవంతుడు తీర్చడానికి సిద్ధంగా ఉంటాడని, ఈ మాసంలో సూర్యుడు ధనస్సు నుండి మకర రాశిలోకి వస్తాడని అన్నారు. లక్ష్మీ కటాక్షం కోసం మహిళలు కుంకుమ పూజ చేయడం చాలా శ్రేష్టమని ఆయన అన్నారు. మనస్పూర్తిగా చిత్తశుద్ధితో చేసిన ఏ పూజలైనా భగవంతునికి చెందుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీధరా చార్యులు, వామనా చార్యులు, సంజయా చార్యులు, సంతోషాచార్యులు, నిఖిలాచార్యులు, సుదర్శనా చార్యులు, వికాస తరంగిణి అధ్యక్షుడు యతిపతి అరుణ, ఆలయ కమిటీ చైర్మన్ క్యాస చక్రాధర్, కమిటి సభ్యులు శ్రీహరి, మహాదేవ్, శ్రవణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వినతి

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని వడ్డెర కాలని, డబుల్ బెడ్ రూమ్ కాలనిలలో నివాసం ఉంటున్న ప్రజలకు ప్రతినెల రేషన్ బియ్యం గ్రామంలో నుంచి తీసుకొచ్చేందుకు ఇబ్బంది అవుతున్న కారణంగా ఇదే ప్రాంతాలలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలని ఇబ్రహీంపట్నం మండల తహసీల్దార్ వరప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పిట్టల వంశీ, గోపాల్, విక్రమ్, సంజయ్, శ్రీను, బాబా, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పది

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు.**



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** యేసు క్రీస్తు త్యాగం,ప్రేమ గొప్పదని,క్రీస్తు బోధనలు మానవాళి శాంతికి మూల కారణం అని,ఆయన బోధనలు అందరూ అనుసరించదగినవని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.పట్టణంలో బుధవారం నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..మైనార్టీల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.అలాగే క్రైస్తవ సోదర,

## తెలంగాణ ట్రాన్స్ కో 1535 యూనియన్ వైస్ చైర్మన్ గా ప్రభుదాస్

**వీణవంక, ప్రభాత వార్త:**



తెలంగాణ ట్రాన్స్ కో 1535 యూనియన్ వైస్ చైర్మన్ గా ఊట్ల ప్రభుదాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ ట్రాన్స్ కో 1535 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా మెట్టు జానయా ఎన్నిక కాగా, మండలంలోని ఎలబాక గ్రామానికి చెందిన ఊట్ల ప్రభుదాస్ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన నియామకానికి కృషి చేసిన వ్యవస్థాపక అధ్యక్షులు వజీర్, రాష్ట్ర నాయకులు కల్లపు శ్రీనివాస్, రాష్ట్ర బివి జేపిసి 1535 అధ్యక్షులు చందర్ సింగ్ లకు ఈ సందర్భంగా ప్రభుదాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా ఊట్ల ప్రభుదాస్ ప్రస్తుతం రామగుండం సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుదాస్ తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ కో 1535 యూనియన్ వైస్ చైర్మన్ గా ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట బిజెపి శ్రేణుల ధర్నా

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల పట్టణంలో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో గత కొద్ది రోజులుగా త్రాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సమస్యను పరిష్కరించాలని అన్నారు. ప్రతి వార్డులలో పారిశుధ్య లోపంతో దుర్వాసన వెదజల్లుతుందన్నారు. ప్రధాన రహదారులు మాత్రమే కార్మికులతో శుభ్రపరుస్తున్నారు కానీ వార్డులలో మాత్రం శుభ్రపరచడం లేదన్నారు . రెండు రోజుల్లో త్రాగునీటి సమస్య పరిష్కరించకపోతే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మ్యాన రాంప్రసాద్, మెరుగు శ్రీనివాస్, కొండ నరేష్, మోర శ్రీహరి, పల్లికొండ



నరసయ్య , కాంభోజ శ్రీధర్, అంకారపు రాజు , చొప్పదండి శ్రీనివాస్, మోర రవి, కొడం రవి, వినయ్ , సిద్ది దేవరాజు , మురళి కృష్ణ , గాలి శ్రీనివాస్, ఊరగొండ రాజు , కొండ ప్రతాప్, రమేష్ , సుంకరి బాలకిషన్ , బండారి వెంకటేశ్వర్లు, జంప రాజు, దేవరాజు, వర్దాల శేఖర్ బాబు వెలిశాల అభి రామారావు , కనుకయ్య , మహిళా నాయకురాళ్ళు , వేముల వైశాలి , కమటం మంజుల , మల్లీశ్వరి లత , వనిత , తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ వైద్య సేవలు అందించి గుర్తింపు పొందాలి

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఉత్తమ వైద్య సేవలు అందించి గుర్తింపు పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షి ంచారు. రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైట్ కోట్ సెర్మనీ బుధవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వైద్య విద్యార్థులకు వైట్ కోట్ లు అందజేసి అభినందించారు. విద్యార్థుల వద్దకు వెళ్లి వారి భవిష్యత్ లక్ష్యాన్ని తెలుసుకొని వారితో చర్చించారు. వైద్య కళాశాలలో ఉన్న ఖాళీల భర్తీకి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులకు సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు ఉందని వివరించారు. రాజన్న



సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులు అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని, జాతీయ స్థాయిలో జిల్లా కళాశాలకు ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ప్రతి అంశాన్ని నేర్చుకోవాలని, భవిష్యత్ లో ఉన్నత వైద్యులుగా గుర్తింపు పొందాలన్నారు మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ ్మనారాయణ, సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్, సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్ , సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో బేడ బుడగ జంగాలు రాణించాలి

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

బేడ బుడగ జంగాలు సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బేడ బుడగ జంగాల కమిటీ నాయకులు దొక్కా రాజేష్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల్లో సుమారు 50 మంది బేడ బుడగ జంగాల కులానికి చెందిన అభ్యర్థులు పోటీ చేయగా గెలిచినా, ఓడిన అభ్యర్థులను సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దొక్కా రాజేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి బేడ బుడగ జంగాలకు చెందిన కులస్తులు సుమారు 50 మంది ఎన్నికల పోటీలో ఉత్సాహంగా నిలిచారని అన్నారు. గెలిచిన, ఓడినప్పటికీ ఉత్సాహంగా ఎన్నికల్లో బరిలో నిలవడం పట్ల వారిని అభినందించారు. ఇదే విధంగా రానున్న ఎన్నికల్లో సైతం బేడ బుడగ జంగాలు అవకాశం వచ్చిన చోట బరిలో నిలవాలని, బరిలో నిలిచిన బేడ



బుడగ జంగాల అభ్యర్థులను గెలిపించడం కోసం తోటి బేడ బుడగ జంగాల కులస్తులు ముందుండి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కూడా బేడ బుడగ జంగాల అభ్యున్నతికి కృషి చేయాలని, అన్ని రంగాల్లో బేడ బుడగ జంగాలకు సముచిత న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హన్మంతు, అనరాశి జలంధర్, చింతల రంగయ్య, వానరాశి అశోక్, చింతం శంకర్, చింతం పోశెట్టి, కడమంచి శేఖర్, మ్యాకల మహేష్, విభూది రవి, అనరాశి రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు పంపిణీ

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త**

:జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు కమీషన్ చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పంపిణీ చేశారు. జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఖరీఫ్ 202324 సీజన్ లో ధాన్యం కొనుగోలు చేయగా, ఇంకా 30 శాతం కమీషన్ రూ. 1,90,73,487, అలాగే రబీ సీజన్లో 2023 24 లో 2,62,446 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 100 శాతం కమిషన్ రూ. 7,86,91,920 విలువైన చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి



కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పంపిణీ చేశారు. మొత్తం రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, డీసీఎంఎస్ ఇంచార్జి శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి చే నాగంపేట సర్పంచ్ కు సన్మానం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం నాగంపేట బిజెపి పార్టీకి చెందిన నూతన సర్పంచ్ మద్దుల రాజిరెడ్డిని బుధవారము కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సన్మానించారు. మంత్రి స్వగృహం కరీంనగర్ లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాజిరెడ్డిని మంత్రి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించవలసిందిగా సర్పంచ్ మంత్రిని కోరగా అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ రాజిరెడ్డి తెలిపారు. సర్పంచ్ వెంట జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## డబ్బులు ఇప్పించాలని టవర్ ఎక్కిన బాధితుడు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

తన కున్న వ్యవసాయ భూమి అమ్మిన కొనుగోలు దారు డబ్బులు చెల్లించలేదని బుధవారం బాధితుడు టవర్ ఎక్కి నిరసన తెలిపారు. మండలములోని వల్లంపట్ల గ్రామానికి చెందిన కర్ల రవి తన పేరిట ఉన్న వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన కరుణాకర్ రెడ్డి కి విక్రయించాడు. అయితే డబ్బులు పూర్తిగా చెల్లించక పోవడముతో న్యాయం కోసం గ్రామ శివారులో ఉన్న టవర్ ఎక్కాడు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ ఐ అశోక్ గ్రామానికి చేరుకొని సమస్య పరిష్కారం ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడముతో బాధితుడు కిందకు దిగాడు.





## విఘ్నేశ్వర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ కు సన్మానం.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన వేల్పుల రేణుక రాజు లను శ్రీ విఘ్నేశ్వర ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలను యూత్ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఘనంగా సత్కారం చేసిన విఘ్నేశ్వర యూత్ సభ్యులకు సర్పంచ్ వేల్పుల రేణుక రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ లక్ష్మీ

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**



తంగళ్ళపల్లి మండలం కేంద్రంలోని జేమ్స్ రెడ్డి చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకలకు సర్పంచ్ మోర లక్ష్మీ ్మరాజం ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోర లక్ష్మీ ్మరాజం మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన ప్రేమ,శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షి ంచారు.క్రిస్మస్ సోదర, సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర లక్ష్మీ ్మరాజం,వార్డు మెంబర్లు,ఏఎంసి వైస్ చైర్మన్,పాస్టర్ లు క్రైస్తవ సోదర,సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు..

## వృద్ధులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ..

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీబిఆర్ఎస్ నాయకులు,మాజీ ఉప సర్పంచ్ అల్వాల సాయిరాం తన కుటుంబ సభ్యులు అల్వాల తిరుపతి మొదటి వర్ధంతి సందర్భంగా మండపల్లిలోని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల ప్రశాంత్,బాబు,సౌమ్య,వేద,బిఆర్ఎస్ నాయకులు సాధుల భాస్కర్,మామిడాల శ్రీనివాస్, వేముల కిషన్,వేముల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు..

## గ్రామ పురోగతికి సుపరిపాలన అందించాలి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

ప్రజలిచ్చిన అవకాశానికి అనుగుణంగా గ్రామ పురోగతికి సుపరిపాలన అందించాలని మాజీ కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్రావు కోరారు. నూతనంగా ఎన్నికైన గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ నాగపురి బుచ్చెల్లి బాలరాజ్ గౌడ్ ను బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో అవకాశం కల్పించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామంలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. ప్రజల సమస్యలు తీర్చినప్పుడే వారి మన్ననలు పొందుతారని ఆ దిశగా నూతన పాలకవర్గం గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బాలరాజు గౌడ్ తో పాటు ఉపసర్పంచ్ బీనవేణి ప్రియాంక శ్రావణ్ లకు సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఒరుగంటి నరసింహులు, నాయకులు లింగన్న గారి దయాకర్ రావు, చెవుల మల్లేశం, గౌస్ ఉద్దీన్, ఎలుక మల్లేశం సలీం పాల్గొన్నారు.

## ఎగువ మానేరు కుడి కాలువ నీరు విడుదల

గంభీరావుపేట, ప్రభాతవార్త:రబీ సీజన్ సాగుకై గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ కుడి కాలువ నీటిని బుధవారము విడుదల చేశారు. కాల్వ కింద 6వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఇరిగేషన్ ఈఈ ప్రశాంత్, డిఈ నర్సింగ్, ముస్తాబాద్ డిఈ రవికుమార్, కొత్తపల్లి, గంభీరావుపేట, లింగన్నపేట, కోళ్ల మద్ది సర్పంచులు నాగపురి బుచ్చెల్లి బాలరాజు గౌడ్, మల్లు గారి పద్మ, పిట్ల ఎల్లయ్య, ఎడబోయిన దిలీప్ ఏఈ వంశీ, శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్

# భూ సమస్యల పరిష్కారం కోసం రైతులతో కలిసి ఆర్డీవోను కలిసిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ నేషనల్ హైవే 63 విస్తరణ లో కల్లెడ గ్రామ రైతులకు సంబంధించిన భూములు కోల్పోతున్న సందర్భంగా కబ్జాలో ఉన్న రైతులు పేర్లు రాకుండా ఓనర్ నాట్ ఐడెంటిఫైడ్ అని రావడం తో తమకు అన్యాయం జరిగింది అని కల్లెడ గ్రామ రైతులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలువగా స్పందించిన ఎమ్మెల్యే కల్లెడ గ్రామ రైతులతో కలిసి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మధుసూదన్ కలిసి కల్లెడ గ్రామ రైతులకు నేషనల్ హైవే 63లో భూములు కోల్పోతున్న కల్లెడ గ్రామ రైతులకు ఓనర్ నాట్ ఐడెంటిఫైడ్ అని వచ్చిన వాటికి తిరిగి రీ సర్వే నిర్వహించి అర్హులైన భూమి కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం చెల్లించే విధంగా చొరవ తీసుకోవాలని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఆర్డీవో మధుసూదన్ ని ఎమ్మెల్యే



డాక్టర్ సంజయ్ కుమార్ కోరారుఈ కార్యక్రమంలో సర్పంచ్ పరశురామ్ గౌడ్,సీనియర్ నాయకులు మహేశ్వర్ రావు,మాజీ సర్పంచ్ మహేశ్వర్ రావు,నాయకులు హరి కిషన్ రావు,రాజన్న,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల మండలంలోని తిప్పయిపల్లి, కోనాపూర్ గ్రామాల్లో ఏఈఓలు శ్రీలత, గ్రీష్మ ఆయిల్ పామ్ సాగు మరియు యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి, పత్తి, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలు సాగు చేస్తున్న రైతులు ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగులో పాటించవలసిన సాగు పద్ధతులు, అంతర పంటల వివరాలు, చీడపీడల నివారణ చర్యలు, దిగుబడి సాధన విధానాలు మరియు మార్కెటింగ్ అవకాశాలపై రైతులకు వివరించారు. ఆయిల్ పామ్ పంట సాగు, దిగుబడి, మార్కెటింగ్ విషయంలో ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా రైతులు ముందుకు రావాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ నాలుగు సంవత్సరాల వరకు రాయితీ సదుపాయం కల్పిస్తున్నందున రైతులు నిర్భయంగా ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. మూడేళ్ల తర్వాత గెలలు కోతకు వస్తాయని, ఒకసారి కోత ప్రారంభమైన అనంతరం దాదాపు 30 నుంచి 35 సంవత్సరాల పాటు సంవత్సరం పొడవునా స్థిర దిగుబడి లభిస్తుందని తెలిపారు. దీంతో రైతులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి జీతంలా నిరంతర ఆదాయం పొందవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తిప్పయిపల్లి సర్పంచ్ ల్యాగల రాజేశం, ఉపసర్పంచ్ అరవింద్, కోనాపూర్ సర్పంచ్ ఏనుగుల తిరుపతి, ఉపసర్పంచ్ గోస్కె సంజీవ్ తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న భూముల పరిరక్షణకు ఎంతకైనా సిద్ధమే

## ◆చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల, ప్రభాతవార్త



తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ భూములను పరిరక్షించుకునేందుకు ఎంతకైనా సిద్ధమేనని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు, బుధవారం ఆయన కొండగట్టు ఆలయం సందర్శించి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు, అనంతరం ఇటీవల నెలకొన్న ఎండోమెంట్ ,ఫారెస్ట్ వివాదాస్పద ప్రాంతాలను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు, వేల సంవత్సరాల చరిత్ర కలిగిన కొండగట్టు అంజన్న దివ్య క్షేత్రంలో భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆలయ భూముల పై కుట్ర జరగడం సహించరాని విషయమని, ఆలయ పరిధిలో ఫారెస్ట్ అధికారులు హద్దులు నిర్ణయించడం వెనుక కుట్ర జరుగుతుందన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ఆయన ఆరోపించారు, క్షేత్రంలోని సీతారామచంద్రస్వామి బేతాళ స్వామి ఫారెస్ట్ పరిధిలోనే ఉన్నాయని హద్దులు పెట్టి నోటీసులు ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు, వేల సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయంలో ఇటువంటి దుర్గతి నెలకొనడం విచారకరమని, రెండు శాఖలకు మంత్రిగా ఉన్న కొండా సురేఖ కొండగట్టు ఆలయానికి వచ్చి వాస్తవాలు తెలుసుకొని , అంజన్న భూములను కాపాడాలని లేకుంటే భక్తుల ఆగ్రహానికి గురవుతారని, అంజన్న



భూముల పరిరక్షణకు ప్రత్యేకించి తాము కమిటీ ఏర్పాటు చేసుకొని పోరాడాల్సి వస్తుందని కూడా మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ పేర్కొన్నారు, అంజన్న భూములను పరిరక్షణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ నెల రోజులైనా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు, స్థానిక ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి పట్టింపు లేదని కూడా విమర్శించారు, బి ఆర్ ఎస్ హయాంలోనే అంజన క్షేత్రంలో అభివృద్ధికి 100 కోట్లు మంజూరైన పనులను చేయించలేకపోతున్నారని ఆరోపించారు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల కొండగట్ట భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని, అంజన్న భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని, ఇందుకు టిఆర్ఎస్ పార్టీ రక్షణ కవచంగా ఉంటామని ఈ సందర్భంగా రవిశంకర్ పేర్కొన్నారు, కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రామ్మోహన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ లు సాగర రావు, మధుసూదన్ రావు, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీలత, మాజీ ఎంపిటిసి బెజ్జంకి చిన్న దుర్గయ్య తో పాటు పలువురు బిఆర్ఎస్ కు చెందిన శ్రేణులు పాల్గొన్నారు

# జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగని కలెక్టర్ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి



ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రేమను పంచుకోవడం, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం ఎలా అన్న విషయాలను క్రీస్తు బోధనలు తెలియచేస్తాయని తెలిపారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షి ంచారు.

# జగిత్యాల వార్త



# సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవంను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కౌన్సెలింగ్ కేంద్రంలో వినియోగదారుల హక్కులుజాగ్రత్తల పై హరిఅశోక్ కుమార్ మాట్లాడారు.మోసాలకు గురయిన వారు వినియోగదారుల కోర్టును ఆశ్రయించి న్యాయం పొందాలన్నారు.ప్రశ్నిస్తూ ఉంటేనే మరోసారి ఎవరినీ మోసం చేయకుండా ఉంటారని గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము,కోశాధికారి వెలముల ప్రకాష్ రావు,పి.సి.హన్మంత రెడ్డి, పూసాల అశోక్ రావుఎమ్.డి.యాకూబ్,నాయిని సంజీవ రావు, విఠల్,కరుణ,పుప్పాల నర్సింగరావు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్, ఉప సర్పంచ్

రాయికల్ ప్రభాతవార్త:



మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బుధవారం సర్పంచ్ , ఉప సర్పంచ్ , వార్డు మెంబర్స్ కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ...రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలకు రైతు సోదరులకు యువ మిత్రులకు హృదయపూర్వక అభినందనలుఇటిక్యాల గొప్పతనం ఏంటి అంటే ఎన్నికలలో భిన్నాభిప్రాయం కలిగి ఉండడం సహజం ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని భావనతోని సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్స్ అందరూ కూడా కలిసి రావడం అందరిని కూడా అభినందిస్తున్నానన్నారు.

# విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోలాస ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వ్యవసాయ కళాశాలలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జానయ్య ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య,డీన్ జాన్సీ రాణి అసోసియేట్ డీన్ భారతి నారాయణన్ భట్ , ఏ డి ఆర్ హరీష్ కుమార్ శర్మ ,సర్పంచ్ శంకరయ్య, నాయకులు అడువల లక్ష్మణ్, కట్ట రాజేందర్ ,బాల ముకుందం, చెట్పల్లి సుధాకర్, బొలిశెట్టి గంగారెడ్డి ,జైరాం సురేష్, అంకం సతీష్, ప్రభాత్ సింగ్ ఠాగూర్ ,ములసపు మహేష్, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాంహన్మాన్ నగర్ సర్పంచ్ ను సన్మానించిన కేంద్ర మంత్రి..

.తిమ్మాపూర్, ప్రభాత వార్త:

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తిమ్మాపూర్ మండలం లోని రాంహన్మాన్ నగర్ సర్పంచ్ గా గెలిచిన బీజేపీ కార్యకర్త పిస్క సౌజన్య కృష్ణకిషోర్ లను కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ శాలువాతో సన్మానించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులకు బుధవారం సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య, ఉప సర్పంచ్ అందె శేఖర్,వార్డు సభ్యులు మెండె రాధ, గుంటుక లత, ఉప్పులేటి ప్రవీణ్, కర్ణకంటి శ్రీనివాస చారి,పోరండ్లకు చెందిన నాంపల్లి సత్తయ్య, పతాకుల చుక్కయ్య, బాలయ్య పల్లి వార్డు సభ్యులు జాడి రాజు,వచ్చునూర్ వార్డు సభ్యులు వీణవంక అంజి, లకు సన్మానం చేసి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు.కేంద్రం ఇస్తున్న



నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ధైర్యం గా ప్రజలకు సేవ లు చేయాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,వేల్పుల రవీందర్ యాదవ్,తక్కిటి దేవేందర్ రెడ్డి, ఉప్పులేటి జీవన్,గుంటుక రాజ్ కుమార్,మారం శివ,వెంకటేష్, తదితరులు సన్మాన కార్యక్రమంలో

## సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి



కలెక్టర్ పమేలా సత్పతికరీంనగర్ టౌన్,ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని జ కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఒక్కో పీహెచ్‌సీ వారీగా సాధించిన ప్రగతి, పీహెచ్‌సీ వారీగా కాన్పులు తదితర వివరాలపై సమీక్షి ంచారు. ప్రసవాలు, ఆరోగ్య మహిళ, ఎన్ఆర్సి, ఆర్బిఎస్కె,108సేవలు, ఆరోగ్యశ్రీ, ఐ, డెంటల్ ఎగ్జామినేషన్, లెప్రసీ సర్వే, టీబీ, ఇమ్యూనైజేషన్ క్యాలెండర్, బూస్టర్ డోస్, గర్భిణీల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయడంపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కనీసం 80శాతం డెలివరీలు ప్రభుత్వ దవాఖానల్లోనే జరిగేలా చూడాలని, గర్భిణీలకు ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలన్నారు.గర్భం దాల్చిన నాటి నుంచి కాన్పు అయ్యేంత వరకు ఆరోగ్య పరిరక్షణపై ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ఆర్ బి ఎస్ కే పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్దేశించిన సంఖ్యలో విద్యార్థులకు స్క్రీనింగ్ చేయాలని,పనితీరు మెరుగు పరచుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి గర్భిణి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని,గర్భిణీల్లో రక్త హీనత లేకుండా చూడాలన్నారు. నాణ్యమైన సేవలందిస్తూ ప్రభుత్వ దవాఖాన పని తీరు పట్ల ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచాలని తెలిపారు. పలు ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరుగుతుండటంపై వైద్యాధికారులను ప్రశంసించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ మందుల కొరత రాకుండా చూడాలన్నారు. రాష్ట్రంలోనే మొదటిసారి జిల్లాలో డెంటల్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తున్నామని పాఠశాలల్లో, పంచాయితీల్లో వైద్య శిబిరాలు నిర్వహించి పరీక్షలు చేయాలన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉన్న అంబులెన్స్‌ను డ్రైవర్లు లేరనే కారణంతో ఖాళీగా ఉంచొద్దని.. అవసరమైన సిబ్బంది ఉన్నచోట సర్దుబాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా నిక్షయ్ పోర్టల్ లో టీబీ వ్యాధిగ్రస్తుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. వారికి అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం అందించే మందుల కోసం రాష్ట్రంలోనే జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రుల నుంచి ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య పెరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. సిబ్బందిని అభినందించారు. అనంతరం క్రిస్మస్ ను పురస్కరించుకొని కేక్ కట్ చేశారు.ఈ సమావేశంలో డిఎంహెచ్వో వెంకటరమణ, అదనపు డీఎంహెచ్వో సుధా, డిప్యూటీ డిఎంహెచ్వోలు చందు నాయక్, రాజగోపాల్, ఇమ్యునైజేషన్ అధికారి సాజిదా, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, జిజిహెచ్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

## ఎన్సిడీసీ ఋణాల మాఫీపై కేంద్రంతో చర్చిస్తా కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త

:ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం సభ్యులు తీసుకున్న ఎన్ సి డి సి నిధులు మాఫీ కై కేంద్రంతో మాట్లాడుతా అని మాజీ గవర్నర్,కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు.కరీంనగర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో బుధవారం కిసాన్ గ్రామీణ మేళా కు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ హడక్ కమిటీ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ అధ్యక్షతన బండారు దత్తాత్రేయ ను మర్యాద పూర్వకంగా కలిసి గొంగళి తో సన్మానం చేశారు. ఈ సందర్భంగా గతంలో గొల్ల కురుమల అభివృద్ధి కోసం కేంద్ర నుండి ఎన్ సి డి సి నిధులు మంజూరు చేశారని ప్రస్తుతం ఆ ఋణాల కాలవ్యవధి పూర్తి అయ్యి



ఋణాలు చెల్లించలేని పరిస్థితి లో గొల్ల కురుమలు ఉన్నారని పేర్కొన్నారుకేంద్రంతో మాట్లాడి మాఫీ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హడక్ కమిటీ సభ్యులు కాల్వ సురేష్, కటిక రెడ్డి బుచ్చన్న, దానే ఓదెలు, చిగుర్ల శ్రీనివాస్, అగిత రవిందర్, గడ్డి శ్రీనివాస్,చౌటపల్లి రంజిత్, దాడి ఆంజనేయులు,దాడి సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యంఅల్ఫోర్స్ దంత వైద్యులకు సత్కారం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

ఆరోగ్యమే మహాభాగ్యమని ,ఆరోగ్యంగా ఉండడం ద్వారా కార్యకలాపాలను చాలా హుషారుగా పూర్తి చేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారుబుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ లో వేడుకగా నిర్వహించినటువంటి దంత వైద్యుల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.దంత వైద్యులకు సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. ప్రధానంగా వారు చేసేటువంటి సేవలు చాలా విశిష్టమైనవి అని ప్రశంసిస్తూ, కరోనా సమయంలో చేసినటువంటి కృషి, త్యాగం మరువలేనిదని కొనియాడారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వారి మార్గదర్శకాలను పాటిస్తూ సమాజానికి చేయూతనిస్తు న్నారని తెలిపారు. అన్ని రాష్ట్రాలలో దంత వైద్యులకు ప్రత్యేకమైనటువంటి గుర్తింపు ఉండడమే కాకుండా మరి హక్కుల పరిరక్షణకై ప్రత్యేకమైన సంఘాలు ఉన్నాయని చెప్పారుదంత వైద్యులైన డాక్టర్ వామన్ రావు, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ మురళి, డాక్టర్ జయకృష్ణ రావు, డాక్టర్ వినయ్ కుమార్ , డాక్టర్ శశివదన, డాక్టర్ సౌజన్య ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, త ల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త



## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన పోలీసులు రూ. 91.500 ఆర్థిక సహాయం అందజేత.

. మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన ఏ. కొండయ్య అనే కానిస్టేబుల్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. 2000 సంవత్సరం పోలీస్ కానిస్టేబుల్ బ్యాచ్ స్నేహితులందరూ కలిసి కొండయ్య కుటుంబాన్ని పరామర్శించి అండగా మేమున్నామంటూ భరోసా కల్పించారు. కొండయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తోటి స్నేహితులు కొండయ్యకు అండగా నిలవాలని మానవ దృక్పథంతో రూ. 91.500 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో 2000 బ్యాచ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో మెరుగైన సేవలు అందించాలి

లక్ష్మీ ్మపూర్ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ..

మానకొండూర్, ప్రభాతవార్త

: వైద్య సిబ్బంది విధుల పట్ల నిరక్ష ్యం చేస్తే చర్యలు తప్పవని లక్ష్మీ ్మపూర్ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లక్ష్మీ ్మపూర్ గ్రామంలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, విధుల పట్ల నిరక్ష ్యం చేస్తే చర్యలు తప్పమన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన తప్పకుండా పాటించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని తెలిపారు. సర్పంచ్ తనిఖీ చేసే సమయంలో ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కలెక్టర్ మీటింగ్ లో ఉన్నారని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు నగునూరి సంపత్, పంచాయతీ కార్యదర్శి చవన్ లాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేను బీజేపీ లో చేరడం అనేది అబద్ధం

### స్థానిక బీఆర్ఎస్ నేతలు ఇబ్బందులు పెడుతున్నారు సర్పంచ్ కొంకట మోని

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామ ప్రజలందరికీ నా నమస్కారములు అంటూ బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ కొంకట మోనిక బుధవారం విలేకరుల తో మాట్లాడుతూ నేను బిఆర్ఎస్ పార్టీ బలపరచిన మహిళా అభ్యర్థిని. బొమ్మనపల్లి గ్రామ ప్రజలు అందరూ కులమతాలకు, పార్టీలకు అతీతంగా నాకు ఓటు వేసి గెలిపించినందుకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. బొమ్మనపల్లి గ్రామ అభివృద్ధే లక్ష ్యంగా పనిచేయాలి అన్నదే నా ముఖ్య ఉద్దేశ్యం అని,ఇదే విధానంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ బాబు, అలాగే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను బుధవారం కలవడం జరిగింది ఏవైనా నాపై అభియోగాలు పార్టీ మారుతున్నట్టు వస్తున్న నేపథ్యంలో దయచేసి ఎవరు కూడా నమ్మొద్దు అని అన్నారు.ఒక హిందువుగా తన మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించు అన్న విధంగా నన్ను బలపరిచిన నా పార్టీని ప్రేమిస్తూ ఇతర పార్టీలను కూడా గౌరవిస్తున్నానుఅని బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ కొంకట మోనిక ప్రభాత వార్త ద్వారా తెలిపారు.

# గీత దాటితే వేటు తప్పదు

## పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చద్దు.. డిజిపి శివధర్‌రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ శాఖలన్నింటిలో చక్కటి క్రమశిక్షణకు అంతకుమించిన వృత్తి నిబద్ధతతకు కట్టుబడి ఉండి, 24గంటలు డ్యూటీనే దైవంగా భావించే పోలీసు వృత్తి ఈ సమాజంలో ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుంది. ఒక్కమాటలో చెప్పాలంటే పోలీస్‌లేని ఈ సమాజాన్ని ఊహించడం చాలా చాలా కష్టం. అలాంటిది పోలీస్ శాఖలో కొన్ని జిల్లాలలో, కొన్ని ప్రాంతాలలో కొంత మంది పోలీస్ అధికారులు పోలీస్‌ఠాణాలను పంచాయితీల అడ్డాలుగా మార్చి సివిల్ తగాదాలను సెటిల్ చేస్తూ పరోక్షంగా అక్రమార్జనకు పాల్పడుతున్నరన్న ఫిర్యాదులు రాష్ట్ర ప్రభుత్వానికి పోలీస్ ఉన్నతాధికార యంత్రాంగానికి అందడంతో ఒక్కసారిగా రాష్ట్ర పోలీస్ బాస్ డిజిపి శివధర్ రెడ్డి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ అంతర్గతంగా లేఖల ద్వారా హెచ్చరికలు జారీ చేసారు. పోలీస్ శాఖలో హోంగార్డు స్థాయి నుండి ఐపిఎస్ అధికారి వరకు ఏ స్థాయిలో ఉన్న అధికారులైన సివిల్ వివాదాల్లోను, కుటుంబ సంబందాలు, ఆస్తి విభజన, భూమి వివాదాలు, ఆర్థిక లావాదేవిల వంటి అంశాలలో తలదూర్చకూడదని, ఎటువంటి సివిల్ పంచాయితీలో జోక్యం చేసుకుంటే తక్షణమే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఇక గీత దాటితే వేటు తప్పదని రాష్ట్ర వ్యాప్తంగా జారీ చేసిన ప్రత్యేక సర్క్యూలర్‌లో కరీంనగర్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లతో పాటు హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ఉత్తర్వులు అందినట్లు తెలిసింది. సివిల్ వివాదాలు, సివిల్ కోర్టు పరిధిలోకి వస్తాయని, ప్రతి పోలీసుకు ఈ విషయం తెలిసి కూడా వాటిపై దృష్టి సారించి పోలీస్ స్టేషన్‌లను సెటిల్‌మెంట్ సెంటర్‌లుగా మార్చడం చట్టపరంగా తప్పని వీటిపై ప్రజల నుండి ఇలాంటి ఫిర్యాదులు వస్తే పార్టీలు, పంచాయితీలకు మళ్లించాలని డిజిపి శివధర్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం వివాదాలను పరిష్కరించిన స్టేషన్‌లు, అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ బాస్ తన లేఖలో వివరించారు. ఈ సివిల్ వివాదాల్లో తలదూర్చే అధికారులు ఏ స్థాయి వారైన ఎవరు మినహాయింపు ఉండరని డిజిపి లేఖలో హెచ్చరించారు. ఇది ఇలా ఉండగా.. కరీంనగర్ జిల్లా పరిధిలోని పలు పోలీస్ స్టేషన్‌లలో కొంత మంది అధికారులు ఒకరిద్దరు ఎజెంట్లను పెట్టుకుని పలు భూ వివాదాలు, రియలేస్టేట్ సెటిల్‌మెంట్‌లు పలు ప్రమాదాలలో ట్రాక్టర్లకు, మోటర్ సైకిళ్లకు, మరికొన్ని ఇతర వాహానాలకు ఇన్సూరెన్స్‌లు లేకపోవడంతో ఆక్సిడెంట్ కేసులలో కొందరు అధికారులు అక్సిడెంట్ అయిన ఒక బండికి బదులు మరో బండిని నమోదు చేసినట్లు రాష్ట్ర ఉన్నతాధికారులకు ఇటీవల ఫిర్యాదులు అందినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలియవచ్చింది. స్టేషన్‌లలో పైరవీలు చేసే కింది స్థాయి సిబ్బంది, పై స్థాయి అధికారులపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలుస్తుంది. ఏదిఎమైన సమాజంలో పోలీస్ వృత్తి నిబద్ధత.. సామాజిక బాధ్యతగా తీసుకుని 24గంటలు విధులు నిర్వర్తిస్తున్నారు. కనుకనే శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జమ్మికుంట పట్టణ నడిబడ్డున.. మారెమ్రోగిన అయ్యప్ప పడిపూజ..

## అశేశంగా తరలివచ్చిన దీక్షలు తీసుకున్న అయ్యప్ప స్వాములు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



ఉత్తర తెలంగాణలో అధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం ముక్కోటి దేవతలకు నెలవుగా మారడంతో సంవత్సరం పొడవున నిత్యం ఎదో ఒక ఆలయంలో ప్రత్యేక పూజలు, వ్రతాలు, హోమాలు, యజ్ఞాలు, అభిషేకాలు జరుగుతూనే ఉంటాయి. అందులో భాగంగానే గత నెల నవంబర్ 16వ తేదిన ప్రారంభమైన శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజలు జమ్మికుంట పట్టణంలో 45రోజులుగా అబాలగోబాలాన్ని సృష్టిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హజరైయ్యారు. వందలాది సంఖ్యలో మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు నిత్యం అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే హోమాలకు, ప్రత్యేక పూజలకు సకుటుంబ సపరివార సమేతంగా హాజరవుతుండడంతో ఆలయం కిటకిటలాడుతుంది. ఎక్కడ చూసిన పగలు, రాత్రి వేళలో అయ్యప్ప స్వామి పడిపూజలు అంబరాన్నంటే సంబరాలతో కొనసాగుతున్నాయి. అందులో భాగంగానే మంగళవారం రాత్రి మంచిర్యాల జిల్లా గూడెంగుట్ట శ్రీ అయ్యప్పస్వామి అన్నవరం సత్యదేవుని పీఠాధిపతిగా 40ఏళ్లుగా సుపరిచితులైన చక్రవర్తుల పురుషోత్తమచార్యులు, జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి 40వసారి అయ్యప్ప మాల ధరించి వందలాది మంది బృందంతో మండల దీక్షలు కొనసాగిస్తున్నారు. వీరి ఇద్దరి ఆధ్వర్యంలో 18వ శబరియాత్ర చేస్తున్న దుంప మల్లయ్య గురుస్వామి పట్టణంలో నిర్వహించిన మహాదివ్య, భవ్య పడిపూజ జమ్మికుంట పట్టణాన్ని "స్వామియే శరణం అయ్యప్ప" అన్న శరుణుఘోషతో పట్టణంలోని దిక్కులు పిక్కటిల్లాయి. సాయంత్రం 7గంటలకు ప్రారంభమైన పడిపూజ రాత్రి 12గంటల వరకు కేరళ రాష్ట్రంలోని శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే విధి విధానంతోనే పలు తాంత్రిక పద్దతులలో చక్రవర్తుల పురుషోత్తమచార్యులు చేసిన పూజలు భక్తులు ఎంతగానో అకట్టుకున్నాయి. ఐదు గంటల పాటు కొనసాగిన మహాపడిపూజలో గణపతిపూజ, సుబ్రహ్మణ్యపూజ, శ్రీ అయ్యప్ప స్వామిపూజ, శివపార్వతుల పూజ, శ్రీ ఆంజనేయస్వామి పూజ, మహాలక్ష్మిదేవి పూజలను దేదివ్యమానంగా నిర్వహించారు. సదానందం గురుస్వామి భజనమండలి ఆధ్వర్యంలో అయ్యప్ప భజనపాటలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. 18మెట్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, ఒక్కొక్క మెట్టు ఔనత్యాన్ని భక్తులకు వివరించారు. 18సార్లు మాల ధరించి, శబరిమలైకి బయలుదేరుతున్న దుంప మల్లయ్య గురుస్వామి దంపతులను చక్రవర్తుల పురుషోత్తమచార్యులు, సిరిమల్లె జయేందర్ గురుస్వామిలు కొబ్బరిమొక్క, మంత్రదండం అందించి, ఆశీర్వచనాలు అందజేసారు. పళ్లికట్టు శబరిమలక్కు.. కల్లుం..ముల్లుం కాలికే మెత్తెయ్.. అంటూ భజనపాట పట్టణంలో భక్తులను ఉత్తేజపర్చింది. అనంతరం పడి ముట్టించిన సమయంలో శరుణుఘోషతో ప్రాంగణం మారుమ్రోగిపోయింది. ఈ సంవత్సరం జరిగిన పడిపూజల్లో మహోన్నతమైన పడిపూజగా భక్తులు చెప్పుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మామిడాల మనోహర్‌గురుస్వామి, అయిత శివప్రసాద్ గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, ఒగ్గు రమేష్ గురుస్వామి, దండ ఎల్లారెడ్డి గురుస్వామి, ముష్కె వీరరాజు గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, సామాల ప్రతాప రెడ్డి గురుస్వామి, అడువాల శ్రీధర్ గురుస్వామి, సహార శ్రీనివాస్ గురుస్వామి, జంగిల్ సుధాకర్ గురుస్వామి, జగదీశ్వర్ గురుస్వామి, ఒల్లాల దామోదర్ గురుస్వామి, మురళి గురుస్వామి, వెంకట్‌రెడ్డి గురుస్వామిలతో పాటు వందలాది మంది అయ్యప్ప స్వాములు, మహిళలు, పిల్లలు హజరైయ్యారు.

**24గంటల అఖండ మణికంఠ నామస్మరణ..**

జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ఉదయం అయ్యప్ప స్వామి అఖండ నామస్మరణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాస్‌శర్మ, ప్రేమ్‌శర్మల ఆధ్వర్యంలో వందలాదిగా తరలివచ్చిన అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో " ఓం మణికంఠాయనమ:.. ఓం మణికంఠాయనమ:.. ఈ అఖండ నామస్మరణ రెండు వందల మంది అయ్యప్ప స్వాములతో 24గంటల పాటు స్మరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం గురువారం ఉదయం 6గంటల వరకు కొనసాగుతుందని అర్చకులు శ్రీనివాసశర్మ తెలిపారు.

**నేడు జమ్మికుంటలో.. ఇంటింట అయ్యప్ప.. ఊరంతా అయ్యప్ప.. రథయాత్ర..**

జమ్మికు ంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం 27వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ప్రతియేట పట్టణంలో ఆలయంలో ఉన్న ఉత్సవమూర్తి అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని సర్వంగా సుందరంగా అలంకరించి, సువర్ణరథంపై అధిష్టించి, వేలాదిగా తరలివచ్చే అయ్యప్ప స్వాములు స్వామివారిని జమ్మికుంట అయ్యప్పస్వామి ఆలయం నుండి పట్టణంలోని పురవీదుల గుండా బాజభజంత్రిలు, నృత్యలు, కొలాటాలు, భజనపాటలతో అంబరాన్నంటే సంబరాలతో స్వామివారిని నేడు గురువారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నాం ఒంటి గంట వరకు ఊరేగింపు జరిపి, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలోని

పుష్కరి కోనేరులో స్వామివారికి చక్రస్నానం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి విజ్ఞప్తి చేసారు.

# హుజూరాబాద్ వార్త



## దివ్యాంగులకు.. సదావకాశం..

### ఈ నెల 27, 28 తేదిలలో ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



గత 15 సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ, తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామి స్వచ్చంద సంస్థగా వెలుగొందుతుంది. ఇప్పటికే వేలాది క్యాంపులు నిర్వహించిన ఆలయ ఫౌండేషన్ ఈనెల 27, 28 తేదిలలో వరంగల్ పట్టణంలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ కొత్తవాడ ఎంవి కాలనీలోని హాల్‌లో ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ బుధవారం జమ్మికుంటలో ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదవశాత్తు, పలు ఇతర కారణాల వల్ల కాళ్లు కోల్పోయి వికలాంగులైన వారికి ఆలయ ఫౌండేషన్ ఆద్వర్యంలో భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి హైద్రాబాద్ వారి సహాకారంతో కాళ్లులేని దివ్యాంగులకు జైపూర్ టెక్నలజీతో తయారు చేసిన కృత్రిమ కాలును అమర్చడం జరుగుతుందని గుణసాగర్ వెల్లడించారు. ఇప్పటికే కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో ఉచిత వైద్య శిబిరాలు ప్రత్యేకంగా కంటి వైద్య శిబిరాలు ప్రత్యేకమైన హార్ట్ డిసిజ్ పేషంట్లకు ప్రత్యేకక్యాంపులు నిర్వహించడం జరిగిందని ఉన్నతవిద్యలు చదువుకునే పేద, నిరుపేద విద్యార్థులకు ఆలయ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఆర్థిక సహాకారం అందించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. కరీంనగర్ జిల్లాలోని దివ్యాంగులు 27, 27 శని, ఆదివారాలలో జరిగే ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీని కాళ్లు లేని వారు సద్వినియోగం చేసుకోవాలని అవసరమైనవారు ముందస్తుగా ఈ సెల్ నెంబర్ 9652110751కు సమాచారం అందించాలని గుణసాగర్ తన ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

## నట్టల మందుల పంపిణీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలో 4వ వార్డులో బుధవారం ప్రభుత్వం చేపట్టిన గొర్రెలు, మేకలలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ గొర్రెల, మేకల పెంపకందారుల అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, వెటర్నరీ డాక్టర్ రవీందర్ రెడ్డి లు పాల్గొని రైతులకు ఉచిత నట్టల మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ లు సత్య లక్ష్మి, ఆర్. శ్రీనివాస్, ఆఫీస్ సబార్డినేట్ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన మల్లన్నపల్లి సర్పంచ్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం మల్లన్నపల్లి ఏకగ్రీవ సర్పంచ్ కలకొండ సరోజన – మధుకర్ రెడ్డి గ్రామాభివృద్ధి కోసం బుధవారం కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు వెళ్లగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ తన కార్యాలయంలో వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, కొమ్మిడి రాకేశ్ రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, మండల గట్టయ్య లు పాల్గొన్నారు.

# యేసు క్రీస్తు చూపిన మార్గంతో సమాజంలో శాంతి

### ట్రినిటి పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:





యేసు క్రీస్తు చూపిన మార్గంతో సమాజంలో శాంతి నెలకొంటుందని ట్రినిటి విద్యా సంస్థల వ్యవస్థాపక చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్దపల్లిలోని ట్రినిటి పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రినిటి విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దాసరి మమతా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ క్రిస్మస్ తాత, దేవదూతల వేషధారణలో పాఠశాలకు హాజరు అయ్యారు. పాఠశాలలో క్రిస్మస్ పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా అలకరించారు. యేసుక్రీస్తు జననం గురించి నాటకం ప్రదర్శించారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని మతాలకు సంబంధించిన పండుగలను పాఠ శాలలో జరుపుకోవడం వల్ల విద్యార్థులు మత సామరస్యం అలవరచుకొని, జాతీయ సమైక్యతకు కృషి చేస్తారని తెలియజేశారు. విద్యార్థులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం

గోదావరిఖని, ప్రభాతవార్త:





ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజే అభివృద్ధికి శ్రీకారం చుట్టారు ఆకెనపల్లి సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్. రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించి, ప్రజాపాలనకు స్పష్టమైన సంకేతం ఇచ్చారు. రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు గ్రామాభివృద్ధే లక్ష్యంగా చర్యలు చేపట్టామని సర్పంచ్ పేర్కొన్నారు. ఆకెనపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం పిలకాని భాగ్య-స్వామికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా తొలి అడుగు వేసినట్లుగా గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్ మాట్లాడుతూ.. తనపై విశ్వాసంతో 182 ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించిన ఆకెనపల్లి ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ సహకారంతో ఆకెనపల్లిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా గ్రామంలో మౌలిక సదుపాయాలు, పేదల గృహ నిర్మాణాలు, అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం రోజునే అభివృద్ధి పనులు ప్రారంభించడంపై గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, కొత్త పాలకవర్గం నుంచి మరింత చురుకైన పాలన ఆశిస్తున్నట్లు తెలిపారు.

## సన్‌షైన్ స్కూల్‌లో రైతు దినోత్సవం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:





మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఉన్న సన్‌షైన్ లెర్నింగ్ పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే రైతు దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు, తాతలు- ముత్తాతలు, తల్లిదండ్రులు హాజరై వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ శ్రీ సయ్యద్ నసీర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, పిల్లల జీవితంలో తాతలు-ముత్తాతల పాత్ర అత్యంత కీలకమని, వారు పిల్లలకు మంచి విలువలు, సంస్కారం, నడవడి, జీవన పాఠాలను నేర్పిస్తారని తెలిపారు రైతుల ప్రాముఖ్యతపై మాట్లాడిన ఆయన, రైతులు సమాజానికి వెన్నెముక అని, మనం రోజూ తినే ఆహారం రైతుల కష్టానికి ఫలితమని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ రైతులను గౌరవించాలని, వారి సేవలను గుర్తించి విలువ ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి వార్డు సభ్యులు, పాఠశాల సిబ్బంది ఉన్నారు

## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ను పరామర్శించిన రాష్ట్ర మంత్రులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి స్వర్గీయ మాజీ ఉపసర్పంచ్ అంతటి రాజలింగం గౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా బుధవారం అన్నయ్య గౌడ్ నివాసానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ, శాసనసభ వ్యవహార శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గనులు భూగర్భ శాఖ మంత్రి వివేక్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రాజలింగం గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్, పొన్నం సత్యం, తొట్ల తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మంత్రి పరామర్శ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి (కాకా) అభిమాని పెద్దపల్లి తుర్కలమద్దికుంట గ్రామానికి చెందిన అనిల్ తాత రాజం ఇటీవల మరణించారు. కాగా రాజం కుటుంబ సభ్యులను మంత్రి వివేక్ వెంకటస్వామి బుధవారం పరామర్శించారు. రాజం చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# పెద్దపల్లి వార్త



## ఎంపిడిఓను మర్యాదపూర్వకంగా కలిసిన బిఎస్‌పి నాయకులు

రామగిరి, ప్రభాతవార్త:



కమాన్‌పూర్ నూతన ఎంపిడిఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రియాంకను బిఎస్‌పి మంథని నియోజక వర్గ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓకు పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి జనగామ రవికుమార్, జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు, జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి, నియోజకవర్గ కార్యదర్శి పూరేళ్ళ రాజేష్ తదితరులున్నారు.

## ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు ఆకుల భూమయ్య

### ఘనంగా ఆకుల భూమయ్య 12వ వర్ధంతి




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు ఆకుల భూమయ్య అని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామిలు అన్నారు. ఆకుల భూమయ్య వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద, అదేవిధంగా జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో ఆకుల భూమయ్య చిత్ర పటానికి బుధవారం వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భూమయ్యను డిసెంబర్ 24, 2013న రాత్రి 10 గంటలకు టిప్పర్‌తో గుద్ది హత్య చేయించారని, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఈ హత్యపై హై కోర్ట్ సిట్టింగ్ జడ్జ్‌చే న్యాయ విచారణ జరిపించి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పులిపాక రవీందర్, గాండ్ల మల్లేశం, బి.సుధాకర్, కే.రాజు, ముడిమడుగుల మల్లన్న, ఎరుకల రాజన్న, బాలసాని రాజయ్య, నారా వినోద్, రెడ్డిరాజుల సంపత్, బండి శంకర్, పార్వతి, సతీష్, నరేష్ తదితరులున్నారు.

## జిఎం దంపతులకు ఆత్మీయ సన్మానం

**రామగిరి, ప్రభాతవార్త:** ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న సింగరేణి ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు అలివేణిలను బుధవారం ఆత్మీయంగా సన్మానించారు. రామగిరి మండలం సెంటనరి కాలనీలోని సేవా భవన్‌లో జిఎం దంపతులకు ఈ సందర్భంగా సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణ, ఇతర సభ్యులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి నాగేశ్వర రావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై పిఎం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ రాజేశం, సేవా సభ్యులు మల్లేశ్వరీ, సుజాత, రాణి, స్వర్ణ లత, సుధ, అశ్విని, అస్మా తదితరులున్నారు.



# గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లకు సహకారం అందిస్తాం



### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

మల్యాల ,ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధికి నిధులతోపాటు ముఖ్యంగా విద్య ,వైద్యం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత నిచ్చి సహకరిస్తామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు, బుధవారం కరీంనగర్ లో ఏర్పాటుచేసిన బిజెపి మద్దతు తో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు, ఈ సందర్భంగా మల్యాల మండలానికి చెందిన పలువురు బిజెపి సర్పంచ్, ఉప సర్పంచ్లు కార్యక్రమానికి తరలి వెళ్లారు, మండలంలోని గొల్లపల్లె గ్రామ సర్పంచ్ గా ఘన విజయం సాధిం చిన గడ్డం నడిపి మల్లేశంను కేంద్రమంత్రి సన్మానించి అభినందించారు. గ్రామాల అభి వృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని ఈ సందర్భంగా బండి హామీ ఇచ్చారు,

# అంజన్నకు మొక్కులు తీర్చుకున్న ముత్యంపేట పంచాయతీ పాలకవర్గం

మల్యాల, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న సన్నిధిలో బుధవారం ముత్యంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం ఎన్నికల్లో గెలిచినందుకు స్వామివారికి ముడుపులు చెల్లించుకున్నారు, కొత్తగా ఎన్నికైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ దారం ఆదిరెడ్డి, ఉప సర్పంచ్ కందిరీ ముత్యంరెడ్డి, వార్డు సభ్యులు బాలె లావణ్య శ్రీనివాస్ తోపాటు వార్డు మెంబర్లు ఎన్నికలకు ముందు అంజన్న క్షేత్రంలో ముడుపులు కట్టగా, గెలిచినందున వారు తమ ముడుపులు విప్పి స్వామివారికి సమర్పించుకున్నారు, ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం



అలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకోగా, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాలను అందించి ఆశీర్వదించారు,

# ఆసుపత్రినిర్మాణంలో ఎమ్మెల్యే కృషి అభినందనీయం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని బీసీ కాలనీలో నూతనంగా నిర్మించిన జిల్లా స్థాయి వంద పడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణంలో చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కృషి ఎంతో అభినం దనీయమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ జహంగీర్ తెలిపారు అతి తక్కువ కాలంలో నిర్మాణానికి నిధులను మంజూరు చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉందని ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు తప్పకుండా అందుబాటులోకి అతి త్వరలోనే రానున్నాయని తెలిపారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర మండల గర్శకుర్తి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గర్శకుర్తి శాఖ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బ్యాంక్ సిబ్బంది మెరుగు ప్రవీణ్ పాటలు పాడుతూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ద్వారా అందే పలు పథకాలు, సేవలు, నగదు రహిత లావాదేవీలు, ఏటీఎం, సామాజిక భద్రత పథకాలు, డిజిటల్ లావాదేవీల పద్ధతులతోపాటు, సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు, బ్యాంకింగ్ ప్రాముఖ్యతపై వివరించారు. కళాజాత వారి మ్యాజిక్ షో ద్వారా అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గర్శకుర్తి శాఖ సీనియర్ మేనేజర్ ఎమ్ డి రజాక్ పాషా, అసిస్టెంట్ మేనేజర్ మెరుగు ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ విక్రమ్ రెడ్డి, క్యాషియర్ రాము, మహిళా సంఘాల మండల అధ్యక్షులు, గ్రూప్ సభ్యులు, రైతులు, ఖాతాదారులు, యువకులు పాల్గొన్నారు.

# రంగారావుపల్లిలో ఉచిత అంత్యక్రియలకు శ్రీకారం

### - జిపి పక్షాన వృద్ధురాలి అంత్యక్రియలు

గంగాధర,ప్రభాత వార్త :



మండల పరిధిలోని రంగారావు పల్లి గ్రామంలో ఉచిత అంత్యక్రియల కార్యక్రమానికి గ్రామపంచాయతీ పాలకవర్గం శ్రీకారం చుట్టింది.గ్రామంలో లంక బుధమ్మానే వృద్ధురాలు మరణించగా ఆమె అంత్యక్రియలను గ్రామ పంచాయతీ పక్షాన నిర్వహించారు. గ్రామంలో ఎవరు మరణించిన గ్రామ పంచాయతీ ఉచిత అంత్యక్రియలు నిర్వహించడానికి గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేస్తూ ఆమోదం తెలిపారు.దీంతో ఈ గ్రామంలో వృద్ధురాలి మృతితో నేటి నుండి ఉచిత అంత్యక్రియల కార్యక్రమం వచ్చిందని సర్పంచ్ దాసరి శంకరయ్య ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు దహన సంస్కారాల కైనా ఖర్చు మొత్తాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం మానవతా ధర్మంగా తాను తన పాలకవర్గం భావించి ఉచిత అంత్యక్రియల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి శంకర్,ఉప సర్పంచ్ ద్యావ బహదూర్ రెడ్డి, వార్డు మెంబర్లు బండ అంజవ్వ, బోనాల లావణ్య,న్యాతారి లింగయ్య,గాలి లక్ష్మి గ్ర,గాలి వర్షిత, జకుల ప్రశాంత్,దోమల అరుణ, తదితరులు పాల్గొన్నారు

# 30న జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్‌లో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 30న మంగళవారం రోజున రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 30న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో రూం నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

చొప్పదండి వార్త

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### జగిత్యాల జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్

మల్యాల, ప్రభాతవార్త:



ప్రజలకు అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య సేవలను అందజేయాలని జగిత్యాల జిల్లా వైద్య అధికారి శ్రీనివాస్ అన్నారు, బుధవారం ఆయన మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు, ఈ సందర్భంగా పీహెచ్సీలో మాతా శిశు, ఆరోగ్య కార్యక్రమాలు, సార్వత్రిక టీకా కార్యక్రమాల రికార్డులను పరిశీలించి, అనంతరం ఫార్మసీ, ల్యాబ్ లను సందర్శించి అమలుతీరును పరిశీలించారు, కాగా జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ తొలిసారిగా ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన సందర్భంగా ఆయనకు మెడికల్ ఆఫీసర్ మోనిక ఆధ్వర్యంలో సిబ్బంది సన్మానించారు, కార్యక్రమంలో హెచ్ ఈ ఓ రమేష్, ఆస్పత్రి సీనియర్ అసిస్టెంట్ సాదిక్ , సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రిని సందర్శించిన అదనపు జిల్లా వైద్యాధికారి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి(లెప్రసి) డాక్టర్ సుధా రాజేంద్ర,క్షయ నివారణా ధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి సం దర్శించినారు. డాక్టర్ సుధా రాజేం దర్ లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాం పెయిన్‌ని పరిశీలించి,సర్వే పటి ష్టంగా చేయాలని, కుష్టు వ్యాధి ఉన్నవారిని గుర్తించాలని సూ చిస్తూ,రికార్డులను పరిశీలిం చినారు. డాక్టర్ రవీందర్ రెడ్డి టీబి కేసులను పరిశీలిస్తూ, టీబీ రిజిస్టర్ తనకి చేసినారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన, డాక్టర్ సురేందర్, సి హెచ్ ఓ ఆర్. వెంకట స్వామి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, జి. శ్రీదేవి హెల్త్ సూపర్వైజర్ వనజ ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ మదర్ థెరిసాలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ థెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా క్రిస్టమస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్ కుమార్ ఫాదర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ క్రిస్టమస్ విశిష్టతను విద్యార్థులకు వివరించారు విద్యార్థులు అన్ని పండగలపై సంస్కృతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు తమ పాఠశాలలో అన్ని రకాల ఉండగలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ట్రస్టు నాయకులు కూర్మాచలం రత్నాకర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



# ఆలయాల నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

రుద్రంగి ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయల నూతన చెర్మెన్ లు సామ మోహన్ రెడ్డి, పల్లికొండ రెడ్డి ఇరు ఆలయాల పాలకవర్గాన్ని బుధవారం స్థానిక సర్పంచ్ గండి నారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. ఇట్టి మహోత్సవానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. నూతన పాలకవర్గం ఆలయాల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఆలయాల అభివృద్ధి కోసం గ్రామ ఎన్ఆర్ఐ లు సహకరించాలని, ప్రభుత్వ సహకారం కూడ ఉంటుందన్నారు. ఆలయాల వార్షికోత్సవాలు గాని శివరాత్రి సమయంలో గాని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడలన్నారు. ఆలయ పరిసర ప్రాంతం



అంతా పచ్చదనంతో నిండి ఉండే విదంగా నూతన పాలకవర్గం చర్యలు తీసుకోవాలన్నారు. నూతనంగా ఎన్నికైన పాలక వర్గానికి ఆయన హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

వేములవాడ వార్త

## గల్ఫ్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన దేశెట్టి తిరుపతి దుబాయ్ వెళ్లి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి దుబాయ్ కంపెనీ మిత్రులు బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. మల్యాల గ్రామానికి చెందిన దేశెట్టి తిరుపతి ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లి అనారోగ్య కారణాలతో తిరిగి ఇంటికి వచ్చి గత 15 రోజుల క్రితం మృతి చెందాడు, దుబాయ్ లో ఉన్న మూడపల్లి గ్రామానికి చెందిన నాగుల శేఖర్ గౌడ్, తిరుపతి మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని తిరుపతి కుటుంబ పరిస్థితిని తోటి కంపెనీ స్నేహితులకు తెలుపగా లక్ష పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, నగదు ఆర్థిక సహాయాన్ని బుధవారం మృతుడి భార్య కళావతికి అందజేశారు, మృతుడికి కుమారుడు అజయ్, కూతురు అంకిత ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి నాయకులు నక్క లక్ష్మణ్,బుర్ర ప్రవీణ్, సూత్రం కర్ణాకర్,సత్తయ్య, ఈసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లను సన్మానించిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి, సనుగుల, కిష్టంపేట, మర్రిగడ్డ, చందుర్తి, కట్ట లింగంపేట, ఆశిరెడ్డి పల్లె గ్రామ సర్పంచ్ ల ను యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్ (లడ్డు) బుధవారం సన్మానించారు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు గెలుపొందడంతో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, కిష్టంపేట గ్రామ సర్పంచ్ గా మొకెనపల్లి దేవరాజు,సనుగుల సర్పంచిగా బొడిగే లావణ్య అనిల్, ఆశిరెడ్డి పల్లె సర్పంచిగా బొజ్జ మల్లేశం, మర్రిగడ్డ సర్పంచిగా దూది మనిషా శ్రీనివాసరెడ్డి, కట్ట లింగంపేట సర్పంచ్ గా అవారీ రమేష్, చందుర్తి సర్పంచ్ గా పులి సత్యం గౌడ్, బండపల్లి సర్పంచ్ గా కటకం మల్లేశం జోగాపూర్ ఉప సర్పంచ్ గా గంట మల్లేశం ఎన్నిక కావడంతో ఆయా గ్రామాల్లో నవీన్ పర్యటించి నూతన సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంత పూరి బాలు నాయకులు మ్యాదరి లక్ష్మీరాజం, అజయ్ రెడ్డి, ఎండి కరీం, రామిని సాయి, బొల్లిపల్లి చిరంజీవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

చందుర్తి ప్రభాతవార్త:



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మూడపల్లి సువార్త ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. బుధవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల డా.బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సువార్త ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు గోలి నర్సింహారెడ్డి, పాస్టర్ అరుందాస్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాజు, అనీల, పుల్కం మధుసూదన్, గొంటి దాస్, నేరెళ్ళ బాబు, పుల్కం శ్రీనివాస్, పుల్కం లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## 25 రోజుల హుండీ ఆదాయం రూ.71.80 లక్షలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ బీమేశ్వర స్వామి ఆలయ 25 రోజుల హుండీ ఆదాయం 71,80,529 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో ఎల్.రమాదేవి తెలిపారు. బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. నగదు రూపంలో 71,80,529 రూపాయలు, 35 గ్రాముల 200 మిల్లీ గ్రాముల బంగారం, 3కిలోల 100 గ్రాముల వెండి ఆదాయం వచ్చిందని వివరించారు. ఈ హుండీ లెక్కింపు ప్రక్రియను ఏసీ ఆఫీస్ ఇన్స్పెక్టర్ రాజమౌళి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయక కార్యనిర్వాహణ అధికారులు, పర్యవేక్షకులు, ఎస్పిఎఫ్ సిబ్బంది, హోంగార్డులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దత్తత దేవాలయమైన శ్రీ నాంపల్లి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో 9 నెలల హుండీ ఆదాయం 15,47,828 రూపాయలు వచ్చిందని ఈఓ తెలిపారు.

## వామ్మో చిరుత..

### -భయాందోళనలో గ్రామ ప్రజలు..

రుద్రంగి ప్రభాత వార్త:





రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో చిరుత కలకలం రేపుతోంది, గ్రామ శివారులోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాం తాల్లో పులి సంచరిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు భయాందోళనలో ఉన్నా రు. గత నెలలుగా చిరుత సంచరిస్తున్నట్లు తెలిపిన సరైన ఆనవాలు లేకపోవడంతో పుకార్లుగా ప్రజలు భావించారు. కాని బుధవారం ఉదయం ఆలయ పరిధిలోని అడవిలో చిరుత అగుపడగా దానిని వీడియో తీసి సోషల్ మీడియాలో వదిలారు. ఈ విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు చిరుత కోసం అడవిలో గాలించారు. చిరుతకు సంబందించి ఎటువంటి ఆనవాల్లు కనుగొనలేదని, ఏది ఏమైన పొలాల్లోకి వెళ్ళే రైతులు అప్రమతంగా ఉండాలని ఫారెస్టు అధికారులు సూచించారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### చందుర్తి సర్పంచ్ పులి సత్యం

**చందుర్తి ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గొర్రెల, మేకల పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి గ్రామ సర్పంచ్ పులి సత్యం గౌడ్ అన్నారు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన గొర్రెల, మేకల నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని గొర్రెల, మేకల యజమానులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని కార్యక్రమాన్ని వినియోగం చుకోవాలన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఈ శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పశువైద్యాధికారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్రి కృష్ణ పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుడు నర్సయ్యకు ఆర్థిక సాయం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోనిమల్కపేట గ్రామానికి చెందిన జిపి కార్మికుడు కర్రోళ్ల నర్సయ్య కూలీ పని చేస్తుండగా కిందపడి తుంటి ఎముక విరగడంతో హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. నరసయ్య కు మెరుగైన వైద్యానికి డబ్బులు లేకపోవడంతో గ్రామస్తులు రూ.10 వేలు, ప్రముఖ న్యాయవాది జవ్వాజి ప్రసాద్ గౌడ్ తనవంతుగా రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలోని దాతలు ఎవరైనా ఉంటే నరసయ్య వైద్యానికి సహకరించి ఆదుకోవాలని ప్రసాద్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పాకాల అంజయ్య గౌడ్,సాయిపెల్లి సత్యం, పాకాల శ్రీకాంత్ గౌడ్, ఎదురుగట్ల తిరుపతి, జిల్లా సతీష్, సింగిటి రాజు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ కు అనుమతులు ఇవ్వొద్దు

### కనగర్తిలో ఇసుక ఇవ్వొద్దు.. ట్రాక్టర్లను అడ్డగించిన రైతులు

### రైతులు, స్థానికుల ఆందోళన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



తమ గ్రామంలో ఇసుక రీచ్ కు అనుమతులు ఇవ్వద్దని మండలంలోని కనగర్తి గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం కనగర్తి గ్రామ శివారులోని మూలవాగు నుండి రెవెన్యూ అధికారులు ఇసుక తరలింపు పర్మిషన్ ఇవ్వగా గ్రామస్తులు ట్రాక్టర్లు వాగులోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు. ఒక కనగర్తి గ్రామంలోని ఇసుక రీచ్ కు 8 గ్రామాల నుండి వందల సంఖ్యలో ట్రాక్టర్లు రావడంతో తమ కులాలకు వెళ్లే దారి పూర్తిగా పాడైతుందని, వాగులోని మంచినీళ్ల బావి కి నష్టం జరుగుతుందని, ఇసుక ట్రాక్టర్లు అతివేగంతో నడపడంతో దుమ్మంతా తమ



ఇళ్లలోకి చేరుతుందని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో గ్రామ సభ నిర్వహించి తీర్మానం చేసుకున్న తర్వాతనే ఇక్కడ పర్మిషన్ ఇవ్వాలని అంతవరకు ఇక్కడ ఇసుక పర్మిషన్లు ఇవ్వవద్దని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు చేరుకొని రైతులకు సర్ది చెప్పడంతో ఇసుక రవాణా కొనసాగించారు.

# లక్ష్యంతో ముందుకు సాగితేనే భవిష్యత్ బంగారుమయం

## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో అలరించిన ఫ్రెషర్స్ డే

పెద్దపల్లి, ప్రభాతవార్త:

లక్ష్యంతో ముందుకు సాగితేనే భవిష్యత్ బంగారు మయంగా మార్చుకోవచ్చని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్ అన్నారు. పెద్దపల్లిలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్‌లో బుధవారం ఎంబిఎ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యంతో పయనిస్తే లక్ష్యసాధన మిమ్ములను వెతుక్కుంటూ వస్తుందన్నారు. ట్రినిటీ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఏ ఒక్కరు కూడా ఖాళీగా ఉండరని, దాని కోసం రానున్న రోజుల్లో మెగా ఉద్యోగ మేళా నిర్వహించి ప్రతి విద్యార్థి



ఉద్యోగిగా మారేలా దోహద పడుతామని అన్నారు. అనంతరం వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక నృత్యాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఏవో సురేష్, రాజిరెడ్డి, చొప్పరి వంశీ, ఎంబిఎ హెచ్ఓడి డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ రామ్మోహన్, సీనియర్ ఉపాధ్యాయులు రమేష్, శ్రావణి, శ్రీలత, నాగలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి

## కోల్ ఇండియా డైరెక్టర్‌కు ఎస్‌సిసిడబ్ల్యూయు నేతల వినతి

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని

ఐఎఫ్‌టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌సిసిడబ్ల్యూయు) నాయకులు విజ్ఞప్తి చేశారు. కలకత్తాలోని కోల్ భవన్‌లో కోల్ ఇండియా డైరెక్టర్ వినయ్ రంజన్ ఎస్‌సిసిడబ్ల్యూయు నాయకులు కలిసి వినతి అందజేశారు. 2013 జనవరి నెలలో కోల్ ఇండియా యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు హైపర్ కమిటీ వేతనాలు చెల్లించాలని సర్క్యులర్ విడుదల చేయడం జరిగిందన్నారు. కానీ నేటికీ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు అమలుకు అవడం లేదన్నారు. ఇప్పటికైనా కోల్ ఇండియా యాజమాన్యం చొరవ తీసుకొని సింగరేణిలో పని చేసే కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈ.నరేష్, డి.బ్రహ్మానందం, ఎ.వెంకన్న, జే.సీతారామయ్య, గౌని నగేష్, ఎన్.సంజీవ్, మోతుకూరి మల్లికార్జున్ తదితరులున్నారు.

# రెండు కార్డుల విధానానికి ముగింపు పలకాలి

## -టియుడబ్ల్యూజే రాష్ట్ర నేత తగరపు శంకర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో రెండు సంవత్సరాల తర్వాత జర్నలిస్టులకు మంజూరు చేయాల్సిన కొత్త అక్రిడేషన్ కార్డుల జారి కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 252 ను సవరించాలని లేనిపక్షంలో ఉద్యమం చేపడతామని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్143, ఐజేయు) యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తగరపు శంకర్ తెలిపారు. జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీవో రూపకల్పన చేసినట్లు కనిపిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో... పూర్వ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రిడిటే షన్స్ కార్డ్స్ జారీ చేయడం జరిగిందని తగరపు శంకర్ గుర్తు చేశారు. రెండు సంవత్సరాలు ఆలస్యం చేసి తీసుకొచ్చిన కొత్త నిబంధనతో రాష్ట్రంలో సుమారుగా పదివేల అక్రిడేషన్లకు కోత పెట్టే విధంగా కుట్రలు జరుగుతున్నట్లు కనిపిస్తోందని విమర్శించారు.ప్రధానంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేయడం సరికాదన్నారు. అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించొద్దని, అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు కలిగే విధంగా నిర్ణయాలు ఉండాలన్నారు. మండల స్థాయిలో లక్ష జనాభా పైన ఉంటే గతంలో అదనంగా కార్డులు ఇచ్చేవారని, ప్రస్తుతం కేవలం మండలానికి ఒక కార్డు, నియోజకవర్గానికి అసలు కార్డులే లేకుండా ఎత్తివేయడం వల్ల పార్ట్ టైం రిపోర్టర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, మీడియా అకాడమీ ఈ జీవో ను వెంటనే పునః పరిశీలించి అర్హులైన అందరి జర్నలిస్టులకు అక్రిటేషన్ లు అందేలా నూతన జీఓను సవరించాలని టి యు డబ్ల్యూ జే రాష్ట్ర నాయకులు తగరపు శంకర్ డిమాండ్ చేశారు. జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనియన్ పార్కింగ్ జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 27 న కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసనలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టానున్నట్లు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల ప్రాథమిక హక్కుకు సంబంధించిన విషయంలో కొత్త జీవో తో జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరూ కూడా వ్యతిరేకించాలన్నారు. కొత్త జీవో సవరించే విషయంలో ఆలస్యం జరిగినట్లయితే తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకుడు తగరపు శంకర్ హెచ్చరించారు.

# పెరిక కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా చుంచు ఆంజనేయులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పెరిక (పురగిరి క్షత్రియ) కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా చుంచు ఆంజనేయులు ఎన్నికయ్యారు. బుధవారం పెద్దపల్లి పట్టణ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షునిగా చుంచు ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా కర్రె రాజేశం, ముత్తినేని మల్లయ్య ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా చుంచు కనకయ్య, కోశాధికారిగా కర్రె ప్రవీణ్, సంయుక్త కార్యదర్శిగా నరెడ్ల రమేష్, మీడియా కార్యదర్శిగా దొమ్మటి రాజేషను నియమించారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా కర్రె రాజు, చుంచు సురేష్, కొట్టె సత్యం, వక్కల రాజు, ఎంబడి గట్టయ్య, దొమ్మటి రాజేందర్, దొమ్మటి మల్లయ్య, కొట్టె లక్ష్మీ రాజం లను ఎన్నుకున్నారు. సంఘానికి గౌరవ అధ్యక్షులుగా కొట్టె సదానందం, చుంచు మల్లయ్య, కర్రె చంద్రయ్య లను నియమించగా, గౌరవ సలహాదారుగా కారుకూరి సుధాకర్ వ్యవహరిస్తారని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియను పరిశీలకులుగా లగిశెట్టి చంద్రమౌళి, మంద సాయి ప్రణీత్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ కుల మిత్రుల సంక్షేమం, ఐక్యత కోసం సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు.

# మంథని వార్త

## సమస్యలపై జిఎంకు సర్పంచ్‌కు వినతి

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర్ రావుకు రామగిరి మండలంలోని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు గ్రామ సమస్యలపై బుధవారం వినతి అందజేశారు. సెంటినరీ కాలనీ స్టేడియంలోని రాంనగర్ వైపు వెళ్లే రహదారిలో మూసివేసిన గేట్‌ను తిరిగి తెరిపించాలని కోరారు. అనంతరం ఈ నెల 31న జిఎం రిటైర్మెంట్ అవుతున్నా దృష్ట్యా, ఆయనను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అల్లి రమేష్, పున్నమని తేజ, బొంగురాల రవి, తన్నీరు ప్రదీప్, భోగే సతీష్, ఇజ్జగిరి సంపత్, కెక్కర్ల మోహన్, కెక్కర్ల అశోక్ పాల్గొన్నారు.

## గాయత్రిలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ సంబరాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ముందస్తుగా వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయిని సోమిని క్రిస్మస్ పండుగ యొక్క ప్రత్యేకత, విశిష్టతలను పిల్లలకు వివరించారు.పిల్లలచే వివిధ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడాయి. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## 26న హైదరాబాద్‌లో గోపా స్వర్ణోత్సవ వేడుకలు

### గోపా జిల్లా అధ్యక్షుడు మంద రమేష్ గౌడ్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఈ నెల 26న హైదరాబాద్‌లో గోపా స్వర్ణోత్సవ వేడుకలు జరుగనున్నాయని గౌడ అధికారులు మరియు వృత్తి నిపుణుల సంఘం (గోపా) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మంద రమేష్ గౌడ్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోపా స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలకు అనుగుణంగా గౌడ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దడమే గోపా ప్రధాన లక్ష్యమని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తూ, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ, హైదరాబాద్ వంటి నగరాల్లో ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తూ వారి ఉన్నత విద్యకు అండగా నిలుస్తోందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో కులబంధువులు, విద్యావంతులు, వృత్తి నిపుణులు హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు హాజరై స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గోపా ప్రధాన కార్యదర్శి బందారపు యాదగిరి గౌడ్, కోశాధికారి దేవేందర్ గౌడ్, గౌరవ సలహాదారులు బుర్ర జగదీశ్వర్ గౌడ్, ఉపాధ్యక్షులు బాలసాని స్వామి గౌడ్, వీరగోని శ్రీనివాస్ గౌడ్, అడ్డగుంట రాజేందర్ గౌడ్, మాదిడి మహేందర్ గౌడ్, పర్శల దేవేందర్ గౌడ్, మెంటపోతుల రాజయ్య గౌడ్, బొంగోని సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగూరు గ్రామ అభివృద్ధికి నాలుగు గుంటల స్థలం దానం

గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ తోడు ఉంటాం

దన్నపునేని వసంతరావు, వికాస్ రావు.



**బీర్‌పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో తుంగూరు గ్రామానికి చెందిన దన్నపునేని వసంత్ రావుఅతని కొడుకు దన్నపునేని వికాస్ రావు వారు కలిసి తమ పుట్టి పెరిగిన గ్రామ సంక్షేమం కోసం గ్రామ అభివృద్ధి కోసం మేము సైతం తోడుగా ఉంటామని నిర్ణయించుకొని తుంగూరు గ్రామ అభివృద్ధికి నాలుగు గుంటల స్థలం వారి తల్లి సత్యమ్మ గారి జ్ఞాపకార్థంగా,గ్రామ అభివృద్ధి లక్ష్యంతోమొత్తం నాలుగు గుంటల స్థలాన్ని తుంగూరు గ్రామానికి దానంగా అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ విషయాన్ని తుంగూరు గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఏర్పాటు చేసే రోజున సభాముఖంగా చరవాణి ద్వారా ప్రజలకు తెలియచేసినట్టు తెలిపారు.ఈ స్థలంలో నుంచిరెండు గుంటల స్థలాన్ని గ్రామ మహిళా సంఘానికి,మరియు మిగిలిన రెండు గుంటల స్థలాన్ని గ్రామ ఆసుపత్రి అవసరాల కోసం వినియోగించుకోవడానికి కేటాయిస్తున్నామని తెలిపారు.గ్రామ హితం మరియు సమగ్ర అభివృద్ధి కోసంఈ స్థలాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలనిదాతలు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ తుంగూరు గ్రామం తమ జ్ఞాపకాలకు చిరునామా అని పుట్టి పెరిగిన గ్రామానికి ఎంతో సేవ చేయాలని కోరిక ఉందని గతంలోనూ గ్రామ అభివృద్ధి కోసం 6 గంటల భూమి కేటాయించగా అందులో భవన నిర్మాణాలు చేశారు కానీ అధికారులు నాయకుల నిరక్ష ్యం వలన వినియోగించు కోలేకపోయారని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తన తల్లిదండ్రుల కోరిక అని గ్రామం కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వాములుగా పాలుపంచుకోవడం భగవంతుడు తమకు ఇచ్చిన అదృష్టం అని మన గ్రామం మండలంలోని మేజర్ గ్రామమని గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో అందరం కలిసి ముందుకు వెళ్దామని తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులు మధ్యన నూతన పాలకవర్గం సేద తీరిందని నూతన పాలకవర్గానికి గ్రామానికి తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని గ్రామ అభివృద్ధికి ఎటువంటి సహాయం కావాలన్నా ఎల్లప్పుడూ ముందు ఉంటామని పేర్కొన్నారు. సమస్యల్లో ఉన్న గ్రామానికి అడగగానే ఆపద్బాంధవుడిగా నాలుగు గుంటల స్థలం దానంగా ఇవ్వడానికి ముందుకు వచ్చిన గొప్ప మనసున్న వసంతరావు వికాస్ రావు లను గ్రామ ప్రజలు యువకులు అభినందనలతో ముంచేత్తారు. ఏ చోట ఉన్న వారు ఎక్కడికి వెళ్లినా ఉన్న ఊరిని మర్చిపోలేదని అటువంటి సేవ గుణం ఉన్న వికాస్ రావు కుటుంబానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తుంగూరు గ్రామ యువకులు ప్రజలు తెలిపారు.

## అమృత్ 2.వీ పథకంలోని పనులను వేగవంతం చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





మున్సిపాలిటీల్లో జనాభా పెరుగుతున్న దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమృత్ 2.0 పథకం క్రింద నిధులు మంజూరు చేయగా ఈ పథకం కింద వాటర్ ట్యాంక్లు, వాటర్ సంప్, పైప్ లైన్లు నిర్మిస్తున్నారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో పనులు కొనసాగుతున్న నేపథ్యంలో బుధవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ కోరుట్ల మున్సిపల్ పరిధిలో అమృత్ 2.వీ పథకం క్రింద నిర్మిస్తున్న పనులను మరియు లే అవుట్, బయో మైనింగ్ లో భాగంగా డంప్ యార్డులను పరిశీలించారు.ఈ పరిశీలనలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ ఈఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి విరాళం

**-న్యాయవాది పాదం తిరుపతి**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో బుధవారం నూతన పాలకవర్గం సర్పంచ్ గా ముదాం గౌతమి జానారెడ్డి తన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది పాదం తిరుపతి నూతన పాలకవర్గానికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం గ్రామ అభివృద్ధి పనుల నిమిత్తం ప్రత్యేక చొరవ చూపుతూ తన తల్లిదండ్రులు స్వర్గీయ పాదం రాజవ్వ ,రాజయ్యల జ్ఞాపకార్థం 50 వేల రూపాయల విలువగల చెక్కును నూతన పాలకవర్గానికి విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.గ్రామ అభివృద్ధికి విరాళం అందజేసిన తిరుపతికి పాలకవర్గం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఐలయ్య, ఉపసర్పంచ్ మామిడిపల్లి శ్రీమతి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన

ధర్మపురి, ప్రభాతవార్త:



బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న హత్యాకాండకు నిరసనగా ధర్మపురి పట్టణంలో అఖిల భారతీయ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టి,బంగ్లాదేశ్ ఇస్లామిక్ రాడికల్స్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో జియాది మూకలు హిందువులపై దాడులు చేస్తూ, అతికిరాతకంగా హత్యలకు పాల్పడుతున్నారని,వీటిపై భారతదేశం బంగ్లాదేశ్ కు తీవ్ర హెచ్చరికలు జారీచేయాలని సూచించారు. అనంతరం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గొర్రెలు..మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**-పశువుల ఆరోగ్యంపై పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలి**

సర్పంచ్ మిర్యాల్‌కార్ బాలాజీ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మిర్యాల్‌కార్ బాలాజీ ముఖ్య అతిథిగా హాజరై మందుల పంపిణీని పర్యవేక్షి ంచారు.ఈ సందర్భంగా సర్పంచ్ బాలాజీ మాట్లాడుతూ..పశువుల పెంపకందారులు తమ జీవాల ఆరోగ్యంపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, మందులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువుల ఆరోగ్యం మెరుగుపడితేనే పెంపకందారుల ఆర్థిక పరిస్థితి బలోపేతం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలిశాశ్రీనివాస్, పశువైద్య సిబ్బంది తిరుపతి రెడ్డి, గ్రామ పశుపెంపకందారులు తదితరులు



# ధర్మపురి వార్త

## ఎల్లమ్మ పట్నాలకు మంత్రికి ఆహ్వానం

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల కేంద్రంలో ఎల్లమ్మ పట్నాల పండుగకు మంత్రీ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ను ఆహ్వాన పత్రిక అందజేసి ఈనెల 26 నుండి 30 వరకు జరగనున్న ఎల్లమ్మ పట్నాల పండుగకు మంత్రి అడ్లూరు లక్ష ్మణ్ కుమార్ ను హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగునూరి రామ గౌడ్, నగునూరి నర్సా గౌడ్, జంగ శ్రీనివాస్ , పొన్నం రాహుల్ , ఇల్లందుల అంజన్న, మానాల లక్షీ ్మనారాయణ, దామ్మ రెడ్డి, బుర్ర లింగన్న, నగునూరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్,పాలకవర్గానికి సన్మానం

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండలంలో నూతనంగా ఎన్నికై పదవీ బాధ్యతలు చేపట్టిన బుగ్గారం గ్రామ పంచాయతీ పాలక వర్గాన్ని తాజా మాజీ సర్పంచ్ దంపతులు మూల సుమలత శ్రీనివాస్ గౌడ్ లు మంగళ వారం రాత్రి శాలువాలతో సత్కరించారు. పాలక వర్గాన్ని బుగ్గారం లోని వారి స్వగృహానికి ఆహ్వానించి స్వీట్లు పంపిణీ చేసి శుభా కాంక్షలు తెలియ జేసి అభినందించారు. అనంతరం తేనీటి విందు ఏర్పాటు చేశారు. నూతన సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్ లతో పాటు వార్డ్ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## ఘనంగా వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలు

ధర్మపురి,ప్రభాతవార్త:



దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి వేడుకల్ని స్థానిక పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు స్థానిక శివాజీ విగ్రహం వద్దకు చేరుకొని, వాజ్ పేయి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం వాజ్ పేయి ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, కుమ్మరి తిరుపతి, బెజ్జారపు లవన్,తిరుమందాస్ సత్యనారాయణ,పల్లేర్ల సురేందర్, స్తంభంకాడి శ్యాం,పోగుల గుండయ్య,అప్పం శ్రీనివాస్,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సీలు విప్పాలంటే చమటలు పట్టాల్సిందే!.



■కొత్త దుకాణాలకు కొత్త తరం మద్యం సీసాలు ■కల్తీకి ఇక చెక్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాల్లో నాణ్యతపై వస్తున్న విమర్శలకు ఎట్టకేలకు ఎక్సైజ్ శాఖ గట్టి సమాధానం ఇచ్చింది. కల్తీ మద్యం అడ్డుకట్టే లక్ష్యంతో 'కొత్త తరం' సీసాలను ప్రవేశపెట్టింది. ఇకపై మద్యం సీసా సీల్ విప్పాలంటే సాధారణంగా చేత్తో తేలికగా తెరవడం కుదరదు. ప్రత్యేక పద్ధతిలో సీల్‌ను పగలగొట్టాల్సిందే. వినియోగదారుడికి కూడా స్పష్టంగా సీల్ విరిగిన శబ్దం వినిపించేలా ఈ కొత్త సీసాలను డిజైన్ చేశారు. ఇంతకాలం మార్కెట్‌లో ఉన్న మద్యం సీసాల్లో సీల్ వ్యవస్థ బలహీనంగా ఉండటంతో, కొన్ని చోట్ల మళ్లీ నింపడం, కల్తీ కలపడం వంటి అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. సీల్ తీసి మళ్లీ అమర్చే అవకాశం ఉండటమే దందాకు దారితీసింది. ఈ పరిస్థితిని గమనించిన ప్రభుత్వం, ఎక్సైజ్ అధికారులతో చర్చించి, పూర్తిగా భిన్నమైన సీల్ టెక్నాలజీని తీసుకొచ్చింది.

## 'వన్‌టైమ్ ఓపెన్' సిస్టమ్

కొత్త సీసాల్లో అమర్చిన సీల్ 'వన్‌టైమ్ ఓపెన్' విధానంలో ఉంటుంది. ఒకసారి తెరిస్తే మళ్లీ అమర్చడం అసాధ్యం. సీల్ విప్పిన వెంటనే లోపలి రింగ్ పూర్తిగా విడిపోతుంది. ఆపై మళ్లీ సీసా నోరు మూయాలన్నా, పాత స్థితికి తీసుకురావడం సాధ్యం కాదు. దీంతో సీసాలో జోక్యం జరిగిందో లేదో వినియోగదారుడికి క్షణాల్లో అర్థమవుతుంది.

## కొత్త దుకాణాల నుంచే ప్రారంభం

మొదటి దశలో కొత్తగా ప్రారంభమయ్యే మద్యం దుకాణాల్లో మాత్రమే ఈ సీసాలను విక్రయించనున్నారు. అక్కడి అనుభవాన్ని బట్టి, రెండో దశలో అన్ని దుకాణాలకు విస్తరించాలనే యోచనలో అధికారులు ఉన్నారు. ముఖ్యంగా పట్టణాలు, సరిహద్దు ప్రాంతాలు, అధిక వినియోగం ఉన్న ప్రాంతాల్లో ఈ కొత్త సీసాలను ప్రాధాన్యంగా అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. వినియోగదారుడికే భరోసాఈ మార్పుతో లాభం నేరుగా వినియోగదారుడికే. సీసా కొనుగోలు చేసిన వెంటనే సీల్ స్థితిని పరిశీలించుకునే అవకాశం ఉంటుంది. సీల్ బలంగా లేకపోతే, దుకాణం వద్దనే తిరిగి ఇవ్వవచ్చు. దీంతో 'ఏమో కల్తీ ఉందేమో' అన్న అనుమానాలకు తావుండదని అధికారులు చెబుతున్నారు.

## అక్రమాలపై దెబ్బ

....కల్తీ మద్యం వల్ల ప్రాణాపాయ ఘటనలు చోటుచేసుకున్న సందర్భాలు గతంలో ఉన్నాయి. అలాగే ప్రభుత్వ ఆదాయానికీ భారీ నష్టం వాటిల్లింది. కొత్త సీల్ వ్యవస్థతో అక్రమ రవాణా, నకిలీ సీసాల తయారీపై గట్టి దెబ్బ పడుతుందని ఎక్సైజ్ శాఖ అంచనా వేస్తోంది. సీల్ డిజైన్ పూర్తిగా మారడంతో, నకిలీ తయారీ ఖర్చు కూడా పెరుగుతుందని, దందాదారులు వెనక్కి తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో నిఘాసీసాల మార్పుతో సరిపెట్టకుండా, క్షేత్రస్థాయిలో తనిఖీలు కూడా పెంచనున్నట్లు ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది. దుకాణాలు, గోదాములు, రవాణా మార్గాలపై ప్రత్యేక నిఘా పెట్టనున్నారు. కొత్త సీసాలతో పాటు బిల్లింగ్, స్టాక్ రిజిస్టర్లను కూడా కచ్చితంగా పరిశీలించనున్నారు.

## ప్రజల సహకారం అవసరం

కొత్త విధానం పూర్తిస్థాయిలో విజయవంతం కావాలంటే ప్రజల సహకారం కూడా కీలకం. సీల్ చెడిపోయిన సీసాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ శాఖ కోరుతోంది. "సీల్ విప్పాలంటే చమటలు పట్టాల్సిందే" అన్న నినాదంతో, మద్యం మార్కెట్‌లో పారదర్శకత తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కల్తీకి చెక్ పెట్టే ఈ కొత్త సీసాలు, నిజంగా దందాకు బ్రేక్ వేస్తాయా? లేక మరో మార్గం వెతుక్కుంటారా? అన్నది క్షేత్రస్థాయిలో అమలు తీరుపైనే ఆధారపడి ఉంది. అయినా, ప్రారంభంగా ఇది సరైన అడుగేనన్నది ప్రజల మాట.

# తగ్గేదేలే

**మల్యాల,, ప్రభాత వార్త**

⊙గుడ్డుతో పరుగులు పెడుతున్న కోడి

⊙అమాంతం పెరిగిన కోడిగుడ్డు, చికెన్ ధరలు


⊙దిగుమతి కూరగాయలతో తగ్గని ధరలు

⊙వండకముందే ధరల మంట.. తినుడెట్లా!

⊙మండిపోతున్న ధరలతో సామాన్యులు విలవిల

⊙నియంత్రణ లేని ధరల తో జనం పారేషాన్ !







మారుతున్న జీవన విధానం లో ఆహార అలవాట్ల లో ప్రధానంగా పోషక విలువలు, సంపూర్ణ ఆరోగ్యానికి శాఖాహారమే ఉత్తమమని వింటూనే ఉంటాం, అందులో కూరగాయల పాత్ర ఎంతో ఉండడంతో వీటి వినియోగం పై మరింత డిమాండ్ పెరిగింది, దీంతో కూరగాయల ధరలకు నియంత్రణ లేక పైపైకి వెళుతున్నాయి, సామాన్యులు సంతకు వెళ్లి కూరగాయలు కొందామంటే మాత్రం అవి అందనంత దూరంలో రేట్లు పెరిగిపోయాయి, మార్కెట్లో కనీసం కిలో రేటు వందకు తగ్గకుండానే కూరగాయల ధరలు భగ్గు మంటున్నాయి, మొన్నటి వరకు వర్షాకాలం పోయి శీతాకాలంలో అడుగుపెట్టినా కూడా ధరల మంట మాత్రం తగ్గడం లేదు, సెప్టెంబర్ నుండి వినాయక ఉత్సవాలు, దాంతో దేవీ నవరాత్రి పండుగలు సందర్భంగా మార్కెట్లో అన్ని రకాల కూరగాయలకు డిమాండ్ పెరిగి ధరలు పెరిగిపోయాయి, ఆ తర్వాత ధరలు తగ్గుముఖం పడతాయని సామాన్యులు ఆశపడ్డ కూడా వాటి ధరలు మాత్రం నియంత్రణలోకి రావడం లేదు, మళ్లీ మల్లన్న దేవుని షష్టి వారాలు, అయ్యప్ప దీక్షలు తరుణం మొదలైంది, దీంతో కూరగాయలకు మరింత డిమాండ్ పెరిగింది, ఇప్పటికే బీర, బెండ కాయలు,చిక్కుడు, టమాటో, ధరలు మధ్య దళారుల వల్ల సామాన్యులకు అందనంత దూరంలో రేట్లు మండిపోతున్నాయి,, ఇక ఆకుకూరల ధరలు మాత్రం అడిగే వీలు లేకుండా ఉంటున్నాయి, రెండు నెల క్రితం కురిసిన వర్షాల వల్ల దిగుబడు తగ్గి ధరలు పెరిగాయని, స్థానికంగా ఉత్పత్తులు తగ్గినందున ఇతర ప్రాంతాల నుండి కూరగాయలను దిగుబడి చేసుకోవడం వల్ల ధరలు పెరిగాయని చిన్నపాటి వ్యాపారులు పేర్కొంటుండగా,ధర పెరుగుదల నియంత్రణపై అజమాషి లేకపోవడమే ఇ న్ దుకు కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు, ఇది ఇలా ఉండగా,కూరగాయల ధరలు ఒకవైపు మంటలు లేపుతుండగా, కోడిగుడ్డు ధర కూడా అమాంతం పెరిగింది, మార్కెట్లో ఆరు రూపాయలు ఉన్న గుడ్డు ధర 8 రూపాయలకు అమాంతం పెరిగింది, అందులో పరిమాణం తగ్గిన గుడ్డు కూడా అదే రేటు కు అమ్మడంతో ప్రజలు గ త్యంత లేక కొనుగోలు చేస్తున్నారు, అంతేకాకుండా మొన్నటి వరకు చికెన్ ధరలు కి 200 ఉండదా, వారం రోజుల నుండి కిలో ధర 280 కి చేరింది,ప్రతి వారం కొనసాగే వారసంత లో ధరలు తక్కువ ఉంటాయని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎంతో ఆశతో వచ్చినా కూడా వారసంతంలో కూడా ధరలు విపరీతంగానే ఉండడం, 500 నోటు తో వస్తే వెంట తెచ్చుకున్న చేతి సంజీ సగం నిండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అయితే సంతకు వచ్చి కూరగాయలను అమ్ముతున్న రైతులు కూడా తాము పండించిన కూరగాయలను కోతుల బెడద , అకాల వర్షాల నష్టం వల్ల, రోజు కూలి పడడం లేదని అంటున్నారు, పట్టణాల్లో ఉండే మధ్య దళారులు అమాయక రైతుల నుండి తక్కువ ధరకు టోకుగా తీసుకొని చిన్నపాటి వెండర్ కు అధిక ధరలకు అమ్మడం వల్ల పల్లెల్లో వారసంతల్లో కూరగాయల ధరలకు నియంత్రణ లేకుండా పోయింది, దీంతో వారసంతలకు వెళ్లి కొనుగోలు చేయడం ఏం లాభమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, మరోవైపు, నెల క్రితం కురిసిన ఆకాల వర్షాల వల్ల నష్టాలలో మునిగి తక్కువ దిగుబడితో కూరగాయలు పండించామని రైతులకు కూడా చెబుతున్నారు, దీనివల్ల తాము కూడా ఎంతో నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అయితే కొనుగోలుదారులు మాత్రం శీతకాలంలో కూడా ధరలు తగ్గకపోతే ఎప్పుడు తగ్గిస్తారని అంటున్నారు,కోడిగుడ్డు ధర 8 రూపాయలకు పెరిగి కొండపై కూర్చుండగా, అదే దారిలో చికెన్ రేట్లు కూడా పెరిగిపోవడంతో ఇంట్లో వంట చేయకముందే మంట పుడుతుంది, కాగా కోడిగుడ్లు, చలికాలంలో ఉత్పత్తి లేకపోవడం, ఆపై ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడం వల్ల రేట్లు పెరిగినట్లు తెలుస్తోంది, ఇక బ్రాయిలర్ కోళ్ల ఫామ్ లనుండి కూడా పెద్ద ఎత్తున ఇతర రాష్ట్రాలకు ఎగుమతి కావడం వల్ల రేట్లు పెరిగినట్లు సమాచారం,

# ప్రపంచంలోని అన్ని దేశాల్లో జరుపుకునే పండగ క్రిస్మస్

■ ప్రతీ ఒక్కరూ మతసామరస్యం పాటించాలి

■క్రిస్టియన్ మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దపీట

■పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

■పెద్దపల్లిలో ఘనంగా క్రిస్మస్ విందు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ప్రపంచంలోని అన్ని దేశాల్లో జరుపుకునే ఏకైక పండగ క్రిస్మస్ అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పెద్దపల్లిలోని డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణుల కోసం క్రిస్మస్ విందును ఘనంగా నిర్వహించారు. ముందుగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొని కేక్ కట్ చేసి, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సోదరభావం వంటి విలువలను బోధిస్తుందని అన్నారు. మత సామరస్యం, ఐక్యతతో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పండుగను అందరూ కలిసి జరుపుకోవడం మన రాష్ట్ర ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆర్డీఓ గంగయ్య, తహశీల్దార్లు దండిగ రాజయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, క్రిస్టియన్ మత పెద్దలు, క్రైస్తవ సోదర సోదరీమణులు, పలు గ్రామాల సర్పంచ్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, చర్చి నిర్వాహకులున్నారు.

# నిరుపేదలకు నీడ కల్పిస్తాం

**రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్**





**ధర్మపురి, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లను నిర్మించి నీడను కల్పిస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని మున్సిపల్ కార్యా లయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన 68 మందికి ఇండ్ల నిర్మాణ మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలోకి దూసుకు వెళ్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని,ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు.అలాగే ఇంతకు ముందు 114 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఇవ్వడం జరిగిందని, అవి నిర్మాణ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిని, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య , దేవస్థానం పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.